



# విజయభాను






విశాఖపట్నం, సోమవారం 18-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 95 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### గుజరాత్ ఎన్నికల ఫలితాలపై

# నెలకొన్న ఆసక్తి

- ఆరోసారి అధికారం కోసం బీజేపీ
- ప్రతిపక్ష పాత్రకు స్వస్తి పలికాలని కాంగ్రెస్



అహ్మదాబాద్: ప్రస్తుతం దేశం యావత్తు సోమవారం వెలువడే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ సొంత రాష్ట్రం కావడం, కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి వెలువడుతున్న ఫలితాలు కావడంతో రాజకీయంగా ఎంతో ఆసక్తిని నెలకొంది. భాజపా వరుసగా ఆరోసారి అధికార పగ్గాలు చేపట్టాలని చూస్తుండగా, రెండు దశాబ్దాల సుదీర్ఘ ప్రతిపక్ష పాత్రకు స్వస్తిపలికి అధికారం హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మరోపక్క మోదీ ప్రధాని అయిన తర్వాత జరిగిన అభివృద్ధికి తార్కాణంగా ఈ ఎన్నికల ఫలితాలను రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గుజరాత్‌లోని 33 జిల్లాల్లోని 37 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభం కానుంది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన భాజపా, కాంగ్రెస్‌లు విస్తృతంగా ప్రచారం చేశాయి. భాజపా ప్రధాని మోదీ నేతృత్వంలో రంగంలోకి దిగగా, కాంగ్రెస్‌ను అన్నీ తానై రాహుల్ గాంధీనే నడిపించారు. మోదీ, అమిత్‌షా ద్వయం రామాలయం, గుజరాత్ ఎన్నికల్లో పాకిస్థాన్ జోక్యం వంటి అంశాలే అస్త్రంగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. అయితే గుజరాత్ అభివృద్ధిని భాజపా గాలికొదిలేసిందని, రాష్ట్ర భవిష్యత్ ప్రశ్నార్థంగా మారిందని, కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దీనితో పాటు పటిదార్ రిజర్వేషన్, ఓబీసీ వంటి అంశాలతో పాటు, కుల సంఘాల అండతో భాజపాను ఎలాగైనా అధికారం నుంచి తప్పించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ అడుగులు వేసింది.

గత కొంత కాలంగా హార్దిక్ పటేల్ నేతృత్వంలో పటిదార్‌లకు రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన చేస్తుండగా, ఓబీసీ రిజర్వేషన్ల తరువాయి 2లో

# దేదీప్యమానం

### ప్రపంచ తెలుగు మహాసభలు

- గుండెల నిండా సంతోషంగా ఉంది
- సాహిత్యానికి పూర్వ వైభవం వస్తుంది
- సాహితీవేత్తలకు తగిన గుర్తింపు దక్కుతుంది
- తెలంగాణలో రసస్ఫూర్తికి కొదవలేదు
- నాకు 3 వేల తెలుగు పద్యాలు కంఠస్థం వచ్చేవి : సీఎం కేసీఆర్



హైదరాబాద్ : ప్రపంచ తెలుగు మహాసభలు చరిత్రలో నిలిచిపోయేలా దేదీప్యమానంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సాహిత్య సమావేశాలకు అద్భుతమైన స్పందన వస్తుంటే గుండెల నిండా సంతోషంగా ఉందని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్‌లో అవధాని జీఎం రామశర్మచే నిర్వహించబడిన శతావధానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవధాని రామశర్మ.. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పద్యరూపంలో అద్భుతంగా వర్ణించారు. అనంతరం రామశర్మను సీఎం కేసీఆర్ శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రపంచ తెలుగు మహాసభలకు 42 దేశాలు, 17 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం నుంచి ప్రతినిధులు తరలివచ్చారని తెలిపారు. రవీంద్రభారతి, తెలుగు విశ్వవిద్యాలయం, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం, సారస్వత తరువాయి 2లో

### రైల్వే ఉద్యోగ నియామకం

# ఇక వేగవంతం

- నియామక ప్రక్రియ ఆర్నెల్లకు కుదింపు
- ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహణకు ప్రతిపాదనలు
- డిసెంబర్ 20లోగా ఆర్‌ఆర్‌బీ నిర్ణయం



దిల్లీ: రైల్వే ఉద్యోగం సాధించాలంటే కనీసం రెండు సంవత్సరాలు వేచి చూడాల్సి వస్తోంది. నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఉద్యోగం చేతికి తరువాయి 2లో

### కాస్త ఓపిక పట్టండి..

# మన ప్రభుత్వం వస్తుంది



అనంతపురం : దేవుడి దయ, ప్రజల అండతో త్వరలో మన ప్రభుత్వం రాబోతుందని.. అధికారంలోకి రాగానే అన్నివర్గాల వారికి న్యాయం జరిగేలా చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పాదయాత్ర చేపట్టిన ఆయన రావులచెరువులో మహిళలను, బత్తులపల్లిలో వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్ర బాబుకు మానవత్వం, విశ్వసనీయత లేవని.. అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిందని చెప్పారు. రేషన్ కార్డు, పింఛన్ సమస్యలను పలువురు మహిళలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపథకాలు ఏవీ సరిగ్గా అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ తరువాయి 2లో

# బీఎస్ఎఫ్‌కు భారీ విజయం

న్యూఢిల్లీ: దేశంలోని తూర్పు ప్రాంతంలో ఏళ్లుగా వేధిస్తున్న వేర్పాటు వాద గ్రూపులకు కాలం చెల్లింది. బంగ్లాదేశ్ గడ్డపై ఏళ్లుగా తలదాచుకుంటున్న ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వేర్పాటువాద గ్రూపులు, రహస్య స్థావరాలు దాదాపు కనుమరుగు అయ్యాయని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ కేకే శర్మ ప్రకటించారు. బంగ్లాదేశ్ సరిహద్దు దళాల సహకారంతో ఈ విజయం సాధించినట్లు వెల్లడించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వేర్పాటు గ్రూపుల సమాచారాన్ని బంగ్లాదేశ్ సరిహద్దు దళాల(బీజీబీ)తో పంచుకోవడంతో వారు దాడులు జరిపేవారని శర్మ చెప్పారు. ఇలా జరిపిన దాడుల కారణంగా వేర్పాటు వాద స్థావరాల సంఖ్య దాదాపు కనుమరుగు అయ్యిందని తెలిపారు. ప్రస్తుతం తరువాయి 2లో






# తరాలు మారుతున్నా విద్య ఏకీకృతం కాలేదు

### గోష్టిలో వక్తల అభిప్రాయం




విశాఖపట్నం : ప్రపంచంలో మారుతున్నప్పటికీ విద్యలో ఏకీకృత ప్రమాణాలు సాధ్యం కావడంలేదని టెక్ సదస్సులో ప్రతినిధులు రూపకర్తల గోష్టిలో పేర్కొన్నారు. విశాఖలో జరుగుతున్న టెక్ సదస్సులో ఆదివారం జరిగిన కార్య క్రమాలలో భాగంగా విద్యలో అసమానత్వం అనుసంధానం అనే అంశంపై నిర్వహించిన చర్చలో ఆధునిక సాంకేతిక విజ్ఞానం ఈ అంతరాలను తగ్గిస్తుందా పెంపొందిస్తుంది అనే అంశంపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు అనుసంధానకర్తగా వ్యవహరించిన రోనికా మాట్లాడుతూ విద్యార్జన జరిగే రంగాలను ఏకం చేసేందుకు సాంకేతిక విద్య సాంకేతిక విద్య వారధిలా ఉపయోగపడాలన్నారు. ఈ విషయంలో యువత ముందుండి నడిపించాలన్నారు పూర్వకాలంలో కులాలు ప్రామాణికంగా ఈ భేదము ఉండేదని ప్రస్తుత కాలంలో గ్రామీణ ప్రాంతం పట్టణ ప్రాంతాలుగా ఈ వ్యత్యాసం కనిపిస్తోందన్నారు ఆర్థిక సామాజిక కోణంలో కూడా తేడాలు గోచరిస్తున్నట్లు చెప్పారు. విద్య నేర్పించే విధానాలలో కూడా చాలా తేడాలు కనిపిస్తున్నాయని వాటిని అధిగమించి అందరికీ అవసరమయ్యే విద్యను ఒకే రకంగా అందించేందుకు కృషి చేయాలన్నారు.

వెనుకబడిన దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు అన్నింటా విద్యా ప్రమాణాలు విభిన్నంగానే ఉంటున్నాయన్నారు. చిన్నారులకు తరువాయి 2లో

# అంతర్ కళాశాలల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



బ్రహ్మపుర : బ్రహ్మపుర విశ్వవిద్యాలయం సౌజన్యంతో స్థానిక ఇంపీరియల్ కళాశాల ఆధ్వర్యంలో మొదటి అంతర్ కళాశాలల పురుషులు, మహిళా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక కల్లికోట కళాశాల క్రీడామైదానంలో ఏర్పాటైన పోటీలను విశ్వవిద్యాలయం ఉపకులపతి రాజేంద్రప్రసాద్ దాస్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఉపకులపతి దాస్ మాట్లాడుతూ మొదటిసారి నిర్వహిస్తున్న ఈ పోటీలో వివిధ కళాశాలల 9 పురుషులు, మహిళా జట్లు పోటీపడడం ఆనందంగా ఉందన్నారు. క్రీడల మండలి కార్యదర్శి గౌరీశంకర్ లాల్ మాట్లాడుతూ అంతర్ కళాశాలల పోటీల్లో రాణించిన క్రీడాకారులు, క్రీడాకారిణులు విశ్వవిద్యాలయం పోటీలకు వెళ్లినప్పుడు అక్కడ కూడా పోటీతత్త్వంతో ప్రత్యర్థి విశ్వవిద్యాలయాల జట్లతో పోటీగా ఆడి బ్రహ్మపుర విశ్వవిద్యాలయం పేరు నిలబెట్టాలని కోరారు. తొలుత ఉపకులపతి దాస్ బాల్ బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో బ్రహ్మపుర విశ్వవిద్యాలయం పీజీ విభాగం, మహామయి మహిళా విద్యాలయ, సిటీ కళాశాల, ఇంపీరియల్ కళాశాల, చికిటి మహా విద్యాలయ, ఆర్‌సీఎం సైన్స్ కళాశాల (కల్లికోట), ఆదివాసీ కళాశాల (బలిగుడ), నవరంగపూర్ కళాశాల, దిషా కళాశాలల పురుషులు, మహిళా జట్లు పోటీపడుతున్నాయి. కార్యక్రమంలో భంజవిహార్ క్రీడల అధికారి రబిచరణ్ మిశ్ర, ఇంపీరియల్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణసాహు, వైస్‌ప్రిన్సిపల్ సురేష్ చంద్ర మిశ్ర, గంజాం జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సంజయ్ బిశోయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్‌బ్యాడ్మింటన్‌లో రాణించి అంతర్ కళాశాలల పోటీల్లోకి చేర్చేందుకు క ృషిచేసిన క్రీడాకారిణి సునీత పండాను ఉపకులపతి దాస్ సత్కరించి జ్ఞాపిక అంజేశారు.

# 'వాహనాల గరిష్ట వేగాన్ని తేల్చండి'

విల్లివాక్కం : ప్రమాదాలను నివారణకు ఏ రోడ్లపై ఎంత వేగంతో పయనించాలి అనే విషయాన్ని ఈ నెల 20వ తేదీలోపు నిర్ణయించాలని ఆర్టీఓలు, పోలీసులకు జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్త ప్రమాదాలలో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. ఈ ప్రమాదాలు నివారించడానికి ప్రధాన కారణం వేగమేనని... దాన్ని నిలురించడానికి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సేలం, పెరంబలూరు, తేని, నీలగిరి జిల్లాలు మాత్రం రోడ్లపై వాహనాల వేగాన్ని నిర?యించి జిల్లా కలెక్టర్లకు నివేదిక అందజేశారు. ఇతర జిల్లా అధికారులు గడువులోపు అందజేయాలని ఆదేశించారు. ప్రజల సంచారం, వాహన రద్దీతో కూడుకున్న ప్రాంతాలలో 30 కిలో మీటర్లు, పాఠశాలలు, ఆస్పత్రులు వాణిజ్య సముదాయాలతో కూడిన ప్రాంతాలలో 25 - 30 కిలో మీటర్లు, మలుపులు, కూడళ్లు ఉన్న ప్రాంతాలలో 30 - 40 కిలో మీటర్ల వేగం నిర?యించినట్లు పేర్కొన్నారు.

తర్వాత జిల్లా నిర్వాహకాలు ప్రజల అవగాహనకు ప్రకటన వెల్లడించి, సూచించిన సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారని వివరించారు.

# ప్రజాసేవకే జీవితం అంకితం

బెంగళూరు : 'రెండు సార్లు హృద్రోగానికి శస్త్రచికిత్సలను చేయించుకున్నా. ఆ రెండూ నాకు పునర్జన్మలే. ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసేందుకు అనూహ్యంగా అవకాశం దక్కింది. మరోసారి ఇలాంటి సేవ చేసే అవకాశం దక్కి- అధికారంలోకి వస్తామన్న నమ్మకం నాకుంది. ప్రజా సేవకే నా పూర్తి జీవితం అంకితం'అని మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య ఆయన శనివారం 59వ పుట్టిన రోజును ఘనంగా జరుపుకొన్నారు. రాజరాజేశ్వరినగరలోని రాజరాజేశ్వరి అమ్మవారిని భార్య అనితతో కలిసి దర్శించుకుని, పూజలు చేశారు. విజయనగరలోని ఆదిచుంచనగిరి మఠంలో మఠాధిపతి నిర్మలానంద స్వామి నుంచి ఆశీర్వాదం పొందారు. పార్టీ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన నమ్మ అప్పాజీ క్యాంటీన్‌ను ప్రారంభించారు. అక్కడ రాగి సంగటి, ఆహార విక్రయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ప్రజలు తమకు రాజ్యాధికారాన్ని కట్టబెడితే- అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో అన్నదాతల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే రీతిలో వేర్వేరు కార్యక్రమాలను ప్రారంభిస్తామని చెప్పారు. ఎన్నికల ఏడాది తనకు, పార్టీకి కీలక సంవత్సరంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు సూచించిన నాయకులకే ఎన్నికల్లో టిక్కెట్టు ఇచ్చే ప్రక్రియను జనతాదళ్ ప్రారంభించిందన్నారు. ఎనిమిదో దశకంలో పార్టీలో హేమాహేమీలైన నాయకులు ఉండేవారని, మళ్లీ అటువంటి వారిని తయారు చేయటం కీలకమనానరు. బెంగళూరులోని 28 నియోజకవర్గాల్లో కనీసం 15 క్షేత్రాల్లో గెలుపు సాధించే దిశగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. బెంగళూరు నగరాభివ ృద్ధికి, ఐటీ రంగానికి, ఇప్పటి మెట్రో, ఉపరితల వంతెనలకు శంకుస్థాపనలు చేసింది జనతాదళ పార్టీనేనని గుర్తు చేశారు.

# 'చట్టాన్ని దుర్వినియోగం చేయడం తగదు'

మాన్వి : లింగసూగూరు శాసనసభ్యుడు మానప్ప వజ్జల్ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని లింగసూగూరు తాలూకా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపనగౌడ ఆరోపించారు. రోడలబండ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు గిట్టని వారిపై అన్యాయంగా అట్రాసిటీ కేసులను బనాయిస్తున్నారని, వాటికి కాంగ్రెస్ కార్యకర్తలు భయపడరన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఆయన ఉచిత వివాహాలు, చీరల పంపిణీ అంటూ గిమ్మిక్కులు చేస్తున్నారన్నారు.

# జోరుగా మహామస్తకాభిషేక ఏర్పాట్లు

హాసన్ : గోమటేశ్వరుడి విగ్రహానికి వచ్చే నెలలో నిర్వహించనున్న మహామస్తకాభిషేకాలకు ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని విధానపరిషత్ సభ్యుడు ఎం.ఎ.గోపాలస్వామి వెల్లడించారు. ఆయన విగ్రహం ఉన్న వింధ్యగిరిని డోలీల సాయంతో చేరుకున్నారు. విగ్రహం వెనుక వైపున నిర్మాణంలో ఉన్న మంచె త్వరలోనే పూర్తికానుందని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా కొండపైకి సామగ్రిని తరలించేందుకు తాత్కాలికంగా రెండు లిఫ్టులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉత్సవాల ప్రత్యేక అధికారి వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆరు వేల మంది కూర్చునేందుకు వీలుగా మంచె నిర్మాణం కొనసాగుతున్నట్లు తెలిపారు. వర్షాలకు తుప్పుపట్టని విధంగా ఉంటుందన్నారు. విద్యుత్ షాక్ కూడా కొట్టని విధంగా ఉందన్నారు. పరిశీలనలో అధికారులు జీవన్ క ృష?ప్ప, కదిరేశన్ తదితరులు పాల్గొన్నారు.

# యోధుల స్మరణ సంచిక ఆవిష్కరణ

బెంగళూరు : కార్గిల్ విజయ దివస్‌ను పురస్కరించుకుని నగరంలోని వాయుదళ విశ్రాంత అధికారులు, సిబ్బంది గవర్నర్ వాజుభాయి వాలాను రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. భారత వాయుదళ విభాగంలో సేవల్ని అందించి పరమవీర చక్ర, అశోక చక్ర తదితరాలను అందుకున్న యోధుల చిత్రాలు, వారి సాహసాలతో కూడిన ఒక స్మరణ సంచికను గవర్నర్ ఆవిష్కరించారు. యోధుల త్యాగాలు, వారి పోరాట పటిమను విద్యార్థులకు తెలియజేసే విధంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో ఒక పాఠ్యాంశాన్ని బోధించేందుకు అవకాశం ఇవ్వాలని గవర్నర్‌ను విశ్రాంత అధికారులు కోరారు. బంగ్లాదేశ్‌పై 1971లో విజయం సాధించటం, ఆ తరువాత కార్గిల్‌లో విజయాలను ద ృష్టిలో ఉంచుకుని విజయ్ దివస్‌ను ఆచరిస్తూ వస్తున్నామని విశ్రాంత ఎయిర్ వైస్ మార్షల్ నిర్మల్ తుసు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప వడిపూజ

రాయచూరు : స్థానిక నందీశ్వర దేవస్థానం ఆవరణ శనివారం 'అయ్యప్ప దేవాయ నమః.. అభయ ప్రదాయ నమః' అన్న శరణు ఘోషతో ప్రతిధ్వనించింది. పట్టణంలోని స్వాములంతా ఒక చోట చేరి భక్తిశ్రద్ధలతో వైభవంగా పడిపూజ చేశారు. తెల్లవారుజామున అయ్యప్ప స్వామి పూజలు ప్రారంభమయ్యాయి. స్వామికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా గణ హెూమం, పవన హెూమం, నవగ్రహ పూజలు చేశారు. 11.30 గంటలకు ప్రారం భమైన భజన గంటన్నర సేపు జరిగింది. స్వాములు అయ్యప్పను కీర్తిస్తూ, నృత్యాలు చేస్తూ భక్తి తన్మయత్వంలో మునిగిపోయారు. స్వాముల కుటుంబాలు, భక్తులు పాల్గొన్నారు. గురుస్వామి ప్రభు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. నందీశ్వర దేవస్థానం ప్రధాన అర్చకుడు సంజీవ్ పాల్గొన్నారు.

# సేలం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దు



చెన్నై : సేలం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవా లని ప్రధాని మోదీని ముఖ్య మంత్రి ఎడప్పాడి పళనిస్వామి కోరారు. ఈ మేరకు ఆయన రాసిన ఓ లేఖలో.. సేలం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిం చకూడదని ఏప్రిల్ 26న లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్నతమైన స్టీల్‌ను అందిస్తూ తమిళనాడుకు గుర్తింపుగా సేలం స్టీల్‌ప్లాంట్ ఉందని పేర్కొన్నారు. 2 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ఆ ప్లాంట్ 2016-17లో అభివ ృద్ధి బాటలో సాగిందని తెలిపారు. దీని విస్తరణ ప్రాజెక్టుకు రాష్ట్రప్రభుత్వం రూ.2005 కోట్లను అందించిందని గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ తాజా నష్టాలకు కారణాలను అధ్యయనం చేసి మరింత సమర్థంగా నిర్వహిం చడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రైవేటీకరణ వ్యవహారంలో ప్రధాని జోక్యం చేసుకోవాలని ఆ లేఖలో కోరారు.

# 'సిద్ధరామయ్యకు ఓటమి భయం'

సిరివార : ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఓటమి భయం వెంటాడుతున్నందున నిరాశతో మాట్లాడుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ అధ్యక్షుడు జె.శరణప్పగౌడ ఆరోపించారు. ఈవీఎంలు వినియోగించవద్దని కోరుతున్న ఆయన వాటిని పరిచయం చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం అన్న విషయాన్ని విస్మరించారని అన్నారు. ఓటింగ్ యంత్రాలను దుర్వినియోగం చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందా? అని ప్రశ్నించారు. ఇలాంటి ఆరోపణలు రావటంతోనే ఓటింగ్ యంత్రాలకు కాగితం జోడిస్తున్నారని, ఎవరికి ఓటు పడిందీ స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. మాధ్యమ సర్వేలను కూడా తప్పుపడుతున్నారని, వారిని ఎవరైనా బలవంతంగా చేతులు పట్టుకుని రాయిస్తున్నారా? అని ఎద్దేవా చేశారు. అవినీతి, అక్రమ మార్గాల్లో ముందుకు వెళ్లేవారి కళ్లకు అన్నీ ఆ విధంగానే కనిపిస్తాయన్నారు. యడ్యూరప్ప ఆధ్వర్యంలో చేపట్టిన పరివర్తన యాత్రకు వస్తున్న ప్రజాభిమానాన్ని చూసి సిద్ధరామయ్య ఓర్వలేకపోతున్నారన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### గుజరాత్ ఎన్నికల ఫలితాలపై నెలకొన్న ఆసక్తి

కోసం అల్పేశ్ ఠాకూర్, దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలను వ్యతిరేకిస్తూ జిగ్నేష్ మెవాని ఆందోళన చేస్తున్నారు. మొత్తం రాష్ట్ర జనాభాలో పటిదార్ వర్గం 12శాతం ఉంది. దీంతో ఎలాగైనా భాజపాను అధికారం నుంచి తప్పించాలని కాంగ్రెస్ పటిదార్‌లతో చేతులు కలిపి ఎన్నికలకు వెళ్లింది. రెండు దశల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 68.41శాతం ఓటింగ్ నమోదైంది. తొలిదశలో డిసెంబరు 9న 89 స్థానాలకు ఎన్నికలు జరగ్గా 66.75శాతం ఓటింగ్ నమోదైంది. డిసెంబరు 14న రెండో దశలో 93 స్థానాలకు 69.99శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. 2012 ఎన్నికల్లో 71.32శాతం ఓటింగ్ నమోదు కాగా, ఈసారి 2.91శాతం తగ్గింది.

ఈ ఎన్నికల్లో భాజపా విజయ దుందుభి మోగిస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడిస్తుండగా, అధికారం ఎవరి చేతుల్లోకి వెళ్తుందనేది సోమవారం మధ్యాహ్నానికి తెలిసిపోతుంది.

# దేదీప్యమానం

పరిషత్ వేదికల్లో చోటు సరిపోలేనంత సాహితీప్రియులు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు సీఎం. సాహితీప్రియుల సహకారం వల్ల తెలుగు మహాసభలు ఘనంగా జరుపుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. సభల ముగింపు రోజున చరిత్రాత్మకమైన నిర్ణయాలు వెల్లడిస్తామని కేసీఆర్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు హర్షించేలా తీర్మానాలు ప్రకటిస్తామని సీఎం తెలిపారు.

ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా సాహిత్యానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. కవి సమ్మేళనాలు, చర్చలు చాలా ఆసక్తికరంగా సాగుతున్నాయని తెలిపారు. సభ నిర్వహణ, అతిథులకు భోజన సదుపాయం కూడా బాగున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో సాహితీవేత్తలకు కాస్త ఆదరణ తగ్గిందన్నారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదు.. సాహితీవేత్తలకు తగిన గుర్తింపు దక్కుతుందని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణలో రసస్ఫూర్తికి కొదవలేదన్నారు.

డాక్టర్ లేదా ఇంజినీర్ కావాలని నాన్న కోరుకునేవారు

నేను డాక్టర్ లేదా ఇంజినీర్ కావాలని మా నాన్న కోరుకునే వారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. మా గురువు గారు సాహితీ కవాటాలు తెరిచి నన్ను సాహిత్యం వైపు తీసుకుపోయారని తెలిపారు. ఇంటర్ చదివే రోజుల్లో మా గురువులు తనను ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. ఒకప్పుడు నాకు కూడా 3 వేల తెలుగు పద్యాలు కంఠస్తం వచ్చేవని సీఎం గుర్తు చేశారు.

### తరాలు మారుతున్నా విద్య ఏకీకృతం కాలేదు

### గోష్టిలో వక్తల అభిప్రాయం

ఆటలో కథలు చెబుతూ విద్య నేర్పించడం ఆట బొమ్మలతో బుద్ధి వికసించేలా పజిల్స్ చేయించాలన్నారు 19 17 సంవత్సరంలో వార్త పత్రికలు చిన్న కాలంనుండి పత్రికలు చదివే వారు చదవనివారు వేరుగా ఉండే వారని అదే రేడియో వచ్చిన తరవాత అందర్నీ ఏకం చేసిందన్నారు. గురువులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తే బాగుంటుందో దానిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు సహాయం చేయవచ్చు గానీ అది వారిని సోమరులు గా తయారు చేయకుండా ఉండాలి సాంకేతికతను ఒక పరికరం వాడినట్లుల్ల ఉపయోగించుకోవాలన్నారు గురువులు తల్లిదండ్రులు ప్రభుత్వము సమన్వయంతో పిల్లలకు ఏ విధమైన విద్యను అందించాలి నిర్ణయించాలన్నారు జ్ఞానంతో కూడిన విద్య అవసరమని చెబుతూ ఉపాధిని సంపాదించేందుకు పనికి వస్తుందని జ్ఞానం ఎల్లప్పుడూ మన వెంటే ఉండి ఉన్నతికి తోడ్పడుతుందన్నారు పాపాయి అమ్మ వడి నుండే నేర్చుకోవడం మొదలవుతున్నదన్నారు.

# కాస్త ఓపిక పట్టండి.. మన ప్రభుత్వం వస్తుంది

పథకాలను టీడీపీ వాళ్లకే అందిస్తున్నారని.. ఉద్యోగాలపై పశ్నించినందుకు తనపై కేసు పెట్టారని ఓ ఆశావర్కర్ ఆవేదన చెందారు. దీనికి స్పందించిన ఆయన కాస్త ఓపిక పట్టండని.. మన ప్రభుత్వం వచ్చాక తప్పక న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అన్ని అర్హతలు ఉన్నా ఫించన్ రాకపోవటం ఏంటని.. ఈ విషయంపై కలెక్టర్‌కు లేఖ రాస్తానని ఆయన చెప్పారు. మనందరి ప్రభుత్వం వస్తుంది. ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తుంది. గ్రామంలోనే సెక్రటేరియట్ నెలకొల్పుతాం. గ్రామానికి చెందిన పది మందికి ఉద్యోగాలు ఇస్తాం. అడిగిన 72 గంటల్లోనే పెన్షన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, అన్ని సేవలు అందేలా చూస్తాం. రాజకీయాలు, కులమతాలకతీతకంగా ప్రజలకు సేవలను అందిస్తాం. వృద్ధులకు రెండువేల ఫించన్, వికలాంగులకు మూడు వేల రూపాయలు అందిస్తాం. మన ప్రభుత్వంలో నవరత్నాలు అమలు చేస్తాం. ప్రతి ఒక్కరికి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే నా కోరిక అని వైఎస్ జగన్ తెలిపారు.

# రైల్వే ఉద్యోగ నియామకం ఇక వేగవంతం

వచ్చేంత వరకు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఇకపై అటువంటి సమస్య ఉండకుండా ఉండేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. రైల్వే నియామక ప్రక్రియను రెండేళ్ల పాటు కొనసాగించకుండా.. ఇక నుంచి ఆరునెలల్లోనే ఈ ప్రక్రియను ముగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. అదే జరిగితే.. నెలల పాటు రైల్వే ఉద్యోగం కోసం వేచి చూసే అవసరం ఉండదు.

రైల్వే బోర్డు ఛైర్మన్ అశ్వని లోహాని ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్స్ సమావేశం జరిగింది. రైల్వేలో భర్తీ చేయాల్సిన ఖాళీల సంఖ్య ఎక్కువగా ఉందనే విషయాన్ని జోనల్ హెడ్స్ లోహాని దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా కాలం ఉంటుంది. దరఖాస్తు తీసుకున్న దగ్గర నుంచి ఉద్యోగం రావడానికి కనీసం రెండేళ్ల సమయం పడుతుంది. దీంతో కొంతమంది అభ్యర్థులు వేరే ఉద్యోగాలకు వెళ్లిపోతున్నారు. ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడం, నియాయక ప్రక్రియను వేగంగా పూర్తిచేస్తే బాగుంటుంది అని నార్త్‌ఈస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఈ సమావేశంలో ప్రతిపాదనను తీసుకొచ్చారు.


దీనిపై స్పందించిన లోహానీ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు(ఆర్‌ఆర్‌బీ) తమ నియామక ప్రక్రియను ఆరు నెలల్లోపు పూర్తి చేయాల్సిందిగా సూచించారు. దీనిపై వాళ్ల అభిప్రాయాన్ని డిసెంబరు 20లోపు తెలియజేయాల్సిందిగా కోరారు. డిసెంబరు 2016 నాటికి రైల్వేలో 1.3మిలియన్ల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఇంకా గ్రూప్ సి, డి విభాగంలో 2,25,823 ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. రైల్వే నివేదిక ప్రకారం భద్రతా విభాగంలో 1,22,911 ఖాళీలు ఉండగా.. మిగతా విభాగాల్లో 17,464 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఎక్కువగా డ్రై%వర్లు, గార్డులు, గ్యాంగ్‌మెన్, ఇతర టెక్నికల్ స్టాఫ్ ఖాళీలే ఉన్నట్లు సమాచారం.

# బీఎస్‌ఎఫ్‌కు భారీ విజయం

నిషేధిత వేర్పాటువాద, ఉగ్రవాద గ్రూపులకు సంబంధించి శాశ్వత స్థావరాలేవీ బంగ్లాదేశ్ గడ్డపై లేవని స్పష్టంచేశారు. ఆయా స్థావరాలను అరికట్టడంలో సహకరించిన బంగ్లాదేశ్ సరిహద్దు దళానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బంగ్లాదేశ్‌లో తలదాచుకుంటూ ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్ర, వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని అణచివేయాలన్న దశాబ్దాల నాటి బీఎస్‌ఎఫ్ కల నెరవేరినట్లయ్యింది. గత కొన్నేళ్లుగా వేర్పాటువాద, ఉగ్రవాద గ్రూపులకు సంబంధించిన సమాచారాన్ని బంగ్లాదేశ్‌తో పంచుకోవడంతో ఈ విజయం వరించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ స్థాయిలో ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. ఇలా ప్రతిసారీ 150 నుంచి 200 మంది వేర్పాటువాదులకు సంబంధించిన సమాచారాన్ని పంచుకునేవని ఓ అధికారి వెల్లడించారు. నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర, యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం (ఉల్ఫా) తదితరవేర్పాటువాద గ్రూపులు బంగ్లాదేశ్‌లో రహస్య స్థావరాలు ఏర్పాటు చేసుకున్నాయి.

# జగన్నాథునికి 32 రకాల వంటకాలు అర్పణ



జగన్నాథుని సన్నిధిలో పిండి వంటకాలు

గోపాలపూర్ : విశ్వప్రసిద్ధి పూరీ శ్రీక్షేత్రంలో శనివారం ధనుర్మాసం వేడుకలు ప్రారంభమయ్యాయి. రాత్రి 2 గంటలకే ఆలయం తలుపులు తెరిచారు. తెల్లవారుజాము 3 గంటలకు జగన్నాథ, బలభద్ర, సుభద్రల సన్నిధిలో మంగళహారతి జరిగింది. తర్వాత రోష హెూమం, ద్వారపాల, సూర్యపూజలు, మైలం తదితర సేవల తర్వాత సరిగ్గా 5.30 గంటలకు 'పాహలిభోగొ' పేరిట పొంగళి, మరో 32 రకాల పిండివంటలు పురుషోత్తమునికి అర్పణయ్యాయి. అనంతరం గోపాల వల్లభ సేవ ఏర్పాటైంది. శ్రీక్షేత్ర సమాచారశాఖాధికారి లక్ష్మీధర పూజాపండా 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మకర సంక్రాంతి వరకు (నెల రోజులు) ప్రతినిత్యం తెల్లవారు జాము స్వామికి 32 రకాల వంటకాలు నైవేద్యమవుతాయని తెలిపారు.

మరోవైపు ఆలయ పాలనా కార్యాలయంలో పాలనాధికారి ప్రదీప్‌జెనా అధ్యక్షతన సమావేశం ఏర్పాటైంది. లోగడ శ్రీక్షేత్ర సంస్కార కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ విమల ప్రసాద్‌దాస్ న్యాయశాఖకు సమర్పించిన నివేదికలో గఠగేుడిలోపల ముగ్గురు మూర్తులను దగ్గరగా దర్శనాలను నిషేధించాలని సూచించారు. గఠగేుడిలో మూల విరాట్టులకు దూరంగా బారికేడ్ ఏర్పాటు చేశారు. దీన్నిదాటి ఎవరూ లోపలికి రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ ఆదేశించింది. పాలనాధికారి అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో తీసుకున్న నిర?యం మేరకు ముగ్గురు మూర్తులకు దగ్గరగా ఎవరికీ దర్శనాలకు అనుమతించకుండా ఆంక్షలుఅమల్లోకి వచ్చాయని పూజాపండా చెప్పారు. మరో నిర్ణయం మేరకు ఆలయం లోపల విధులు నిర్వహిస్తున్న సేవాయత్‌లందరికీ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్(గుర్తింపు) కార్డులు పంపిణీ అవుతాయని తెలిపారు.

# బాయికొళి మహాపాత్ర్ జయంత్యుత్సవాలు

బ్రహ్మపుర : విద్యావేత్త, జ్యోతిష్య పండితుడు, సామాజిక సేవతో జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిన బాయికొళి మహాపాత్ర్ చిరస్మరణీయుడని అతిథులు పేర్కొన్నారు. స్థానిక సంస్కారబాది సంస్థ ఆధ్వర్యంలో బాయికొళి మహాపాత్ర్ 110వ జయంత్యుత్సవాలు ఘనంగా ఏర్పాటయ్యాయి.

స్థానిక నీలకంఠనగర్ హౌసింగు బోర్డులోని ఆదర్శ శిశు విద్యామందిర్ ఆవరణలో జరిగిన వేడుకలకు స్థానిక శాసనసభ్యుడు రమేష్‌చంద్ర చ్యవుపట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్వాహక సంస్థ అధ్యక్షుడు త్రినాథ మహరణా అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బీడీఏ అధ్యక్షుడు సుభాష్ మహరణా, నరసింగ శత్పథి, డీసీసీ అధ్యక్షుడు భగవాన్ గంతాయత్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ, అంత ర్జాతీయ స్థాయి రికార్డుల్లో స్థానం సంపాదిం చుకున్న గంజాం జిల్లాకు చెందిన ప్రతిభా వంతులైన సందక ఆనందరావు, సత్యనారాయణ మహరణా, మనోజ్ కుమార్ మహరణాలను నిర్వాహక సంస్థ అతిథుల చేతుల మీదుగా సన్మానించింది.



మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈనెల 23న ఎస్‌వికె కళాశాల పెదగదిలిలో ఉదయం 9గంటలకు క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గంలో గల మొత్తం పాస్టర్లు హాజరగుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. క్రిస్‌మస్ వేడుకలలో అందరూ హాజరుకావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొయ్య ప్రసాద్‌రెడ్డి, నడింపల్లి కృష్ణంరాజు, పేర్ల విజయచార్య, మొల్లి అప్పారావు, రవిరెడ్డి, ఆజమ్‌ఆలీ, మూర్తి యాదవ్, బోని శివరామకృష్ణ, పాత్రుడు, కంపా హనోక్, వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



37వవార్డు పరిధిలో గల జగ్జివన్ నగర్ గ్రామంలో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 67 ఏళ్ళ వయసులో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూన్న దేశంలో ఏకైక ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారివారి సమస్యలను అడిగి తెలుసుకొని సీఎం డాష్ బోర్డు కి అప్ ద్వారా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 31వరకు ఇగ్నో ప్రవేశాలు



విశాఖపట్నం: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) అందిస్తున్న వివిధ కోర్సులలో జనవరి 2018 సెషనం ప్రవేశాలకు దరఖాస్తుల గడువు ఈనెల 31వరకు ఉందని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సంచాలకుడు డాక్టర్ ఎస్.రాజారావు తెలిపారు.

నగరం లోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇగ్నో అందిస్తున్న ప్రోగ్రావమ్‌ల వివరాలు తెలిపారు.

**ఆఫ్‌లైన్‌ద్వారా ప్రవేశాలు**

మెరిట్ ఆధారంగా, ప్రవేశపరీక్ష ద్వారా ప్రవేశాలు నిర్వహించే తొమ్మిది కోర్సులకు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని రాజారావు తెలిపారు. బీకాం( ఏ అండ్ ఎఫ్), బికాం ( సీఏ అండ్ ఏ), ఎం.కాం( బీసీ అండ్ సీజీ) ఎంఏ ఎడ్యుకేషన్, ఎంబీఏ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ప్రాస్పెక్టస్ కోసం ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఇగ్నో అధ్యయన కేంద్రాలను సంప్రదించాలని పేర్కొన్నారు.

అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం విశాఖపట్నం ఉషోదయ జంక్షన్‌లోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో, గాజువాక, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, ఎచ్చెర్ల, అమలాపురం, రాజాం, తుని, అనకాపల్లిలలోని ఇగ్నో అధ్యయన కేంద్రాలలో సంప్రదించవచ్చునన్నారు.

పూర్తి వివరాలకు 0891-2511200/ 300/400, 8499084428 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్య క్రమంలో డా. జి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న

# బీజేపీ 'ఓబిసి' మోర్చా చైతన్య సదస్సు



విశాఖపట్నం: ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ఎదురుగా జైలురోడ్డు దగ్గర ఈనెల 24న జరుగు భారతీయ జనతాపార్టీ 'ఓబిసి' మోర్చా బీసీ చైతన్య సదస్సుకు నగర ప్రజలు అందరికి ఆహ్వానం పలుకుతూ ఎంపీ కంభం పాటి హరిబాబు చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఓబీసీ నగర అధ్యక్షులు కోరాడ అప్పారావు, బీజేపీ నగర అధ్యక్షులు ఎం.నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి, బివిఎస్. ప్రకాష్, బుద్దా లక్ష్మీనారాయణ, పులుసు జనార్ధన్, పార్లమెంట్ సభ్యులు జిసి.నాయుడు, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి సుజాత, ఓబిసి నగర ప్రధాన కార్యదర్శి రోణంకి విజయచంద్రుడు, ఉరికోటి అప్పారావు, ఉపాధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు లారీల రాకపోకలపై వ్యతిరేకంగా పాదయాత్ర



పరవాడ: బొగ్గులారీలు రాకపోకలకు వ్యతిరేకంగా ఆదివారం ఉదయం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరవాడ ఎమ్ఆర్ఒ ఆఫీస్ జంక్షన్ నుండి ఈ పాదయాత్ర ప్రారంభించి సినిమాహాల్ జంక్షన్ మీదగాఈ పాదయాత్ర చేసి చివరగా పరవాడ సంతబయల వద్ద ఈ కార్యక్రమాన్ని ముగించారు. అనంతరము అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బొగ్గులారీలు వలన దుమ్ము, దూళితో పరవాడ అంతా బొగ్గుమయంగా తయారయ్యిందని అన్నారు. బొగ్గులారీలు రాకపోకలు ఆపకపోతే పాదయాత్రతో ప్రారంభించిన ఈకార్యక్రమం ఇంతటితో అగదని తీవ్రపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడు, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు, పరవాడ ఎమ్‌పిటిసి సిరపురపు అప్పలనాయుడు, స్కూల్ కమిటీ ఛైర్మన్ పైలహరేష్, వైసీపీ యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టిశేఖర్, జనసేనసేవధాళ్ సభ్యులు మోటూరు సన్యాశినాయుడు, బొద్దపు శ్రీనువాసు కాసులు, వెన్నెల సన్యాశిరావు, కెయస్‌ఎ. రామయ్యానాయుడు, మాణిక్యం, గనిశెట్టి సత్యనారాయణ మరియు అధిక సంఖ్యలో అఖిలపక్షనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్

విశాఖపట్నం : స్థానిక రుషికొండ బీచ్ సమీపం లోని గీతం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్)వలంటీర్ల మరియు ఇండియన్ కోస్టల్ గార్డ్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 120 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని బీచ్ పరిసరాలను శుభ్రం చేశారు. బీచ్ లోని వ్యర్థాలను తొలగించి సందర్శకులకు పరిశుభ్రత పాటించాల్సిం దిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ యు ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్, గీతం ఫార్మసి ప్రిన్సిపాలఖ ఫొఫెసర్ ఎస్.గణపతి తో పాటు ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వి.స్వామి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రం అఫీసర్ డాక్టర్ సుబ్రమణ్య మండల్ తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత వైభవంగా శ్రీ హరనాథుని జయంతి



దివ్య అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ కుసుమహరనాథులు

విశాఖపట్నం : శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమ కమిటీ వారి ఆధ్వర్యంలో దువ్వాడ రాజీవ్‌నగర్‌లో గల శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమ ప్రాంగణంలో అత్యంత వైభవంగా శ్రీ హరనాథుని జయంతిని నిర్వహించినాము. శ్రీ రాధాకృష్ణ అభిన్న స్వరూపులైన ప్రేమావతారులు శ్రీ కుసుమ హరనాథులకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు సాంప్రదాయ రీతిలో నిర్వహించడమైనది. శ్రీ హరనాథుని ప్రేమతత్వంపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కొత్ర కనకరాజులు ప్రవచనం చేసి స్వామివారి దివ్య ప్రేమతత్వాన్ని తెలియజేశారు. ఆశ్రమ ప్రాంగణంలో జయ హరనాథ జయ-కుసుమ కుమారి జయ అని సామూహికంగా భక్తులచే అఖండ నామ సంకీర్తన నిర్వహించినాము. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదము వితరణ చేయడమైనది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ కుసుమ హరనాథులను దర్శించుకొని భక్తికి లోనైనారు. దివ్య మంగళ మూర్తులకు చేసిన వస్త్ర, పుష్ప అలంకారము ప్రత్యేకతను సంతరించుకుంది. సుప్రభాత సేవతో ప్రారంభమైన నామ ఏకాహ యజ్ఞం దివ్య మంగళ హారతితో ముగిసింది. కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు బి.వి.బాబాజి, కార్యదర్శి, ఆర్.వి.ఎస్.రమేష్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.మంగరాజు, కోశాధికారి ఎస్.అన్నాజిరావు తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక రైస్ గొడౌన్స్ పై విజిలెన్స్ దాడులు..

## ఒక టాటా ఏస్ వాహనంతో పాటుగా రెండు టన్నుల పి.డి.ఎస్ బియ్యాన్ని సీజ్ చేసిన అదికారులు



విశాఖపట్నం క్రైం : అనధికారిక రైస్ గొడౌన్స్ పై విజిలెన్స్ అధికారులు ఆదివారం ఉదయం దాడులు నిర్వహించారు. ఈ మేరకు దొండపర్తి ప్రాంతం సర్కిల్ -2 లో ఒ గుడౌన్ పై నిర్వహించిన దాడుల్లో 2 టన్నుల పి.డి.ఎస్ బియ్యంతో పాటుగా ఒక టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్ .పి. డి కొటేశ్వరావు తెలిపారు.

# దేశీయ సాంప్రదాయ కూరగాయలు పండించండి



విశాఖపట్నం : ''మన కూరగాయల తోట'' కార్యక్రమాన్ని నగర మంతటా విజయవంతంగా నిర్వహించాలని పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయకుమార్ కోరారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రందాలయంలో నిర్వహించిన ''దేశీయ సాంప్రదాయ కూరగాయ విత్తనాల ప్రదర్శన''(ఎగ్జిబిషన్) లో ఆయన మాట్లాడారు. విశాఖ నగరంలో ఇప్పటికే 4,680 మంది మన కూరగాయల తోట కార్యక్రమంలో భాగస్వామ్యుల య్యారన్నారు. ఇంటిలో వచ్చే కూరగాయల వ్యర్థాలతో ఎరువు తయారు చేసే కార్యక్రమంలో 6,300 మందికి పైగా మూడు మట్టి గోళాలను కొని ఎవరికివారే తమ ఇంటివద్ద ఎరువు తయారు చేసుకుంటున్నారని ఆయన వివరించారు. తయారైన ఎరువుతో కూరగాయలు పండిస్తున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగు తొందన్నారు. ఈ విధానాన్ని నగరంలో మరింతగా ప్రచారం చేసి నగరవాసులందర్నీ భాగస్వామ్యులను చేసేందుకు తమ కార్యకర్తలు కృషి చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని ఆయన కోరారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమిసంహారకాలు, రసాయన కలుపుతీత మందులతో పండిన హైబ్రీడ్, సీడ్‌లెస్ పంటలతో మొహంమొత్తిన వారూ, రుచిగా లేవని ఆరోపిస్తున్నవారూ, రసాయనాల వల్ల అనారోగ్యానికి గురైన వారంతా ప్రస్తుతం ''దేశీయ సాంప్రదాయ కూరగాయ విత్తనాలతో'' పండిన పంటలంటే మోజు చూపిస్తున్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకుని నగరంలోని ప్రతి ఒక్కరి చేతా ఈ విత్తనాలతో కూరగాయ పంటలు పండించుకునేందుకు మా వంతు కృషి చేయాలనే ఆలోచనతో ఈ విత్తనాల ప్రదర్శన నిర్వహిస్తున్నాం. గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు పివి శిరీష మాట్లాడుతూ ''ఇచ్చి పుచ్చుకునే'' విధానంతో దేశీయ సాంప్రదాయ కూరగాయ విత్తనాలను నగరంలో పెంపొందింపచేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించా మన్నారు. మేము తూర్పుకనుమల్లోనూ, ఇతర మారుమూల ప్రాంతాల్లో ఉన్న విత్తనాలను సేకరిస్తున్నాం. ఈ విత్తనాలన్నింటినీ నగరంలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేసి నగరంలో ''విత్తన నిధి'' (సీడ్ బ్యాంక్) ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా దేశీయ సాంప్రదాయ విత్తనాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోనికి తీసుకు వస్తాం. అయితే ప్రతి ఒక్కరూ తాము విత్తనాలను తీసుకు వెళ్ళడమేకాక ఆ విత్తనాల అభివృద్ధికీ, ప్రతి ఒక్కరికీ విత్తనాలను అందజేసేందుకూ, ఈ విత్తనాలతో కూరగాయలూ, ఆకుకూరలూ పండించు కునేందుకు సహకరించాలని కోరుతున్నాం.

# రాహుల్ నాయకత్వం దేశానికి, పార్టీకి అవసరం

## పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాహుల్ నాయకత్వం దేశానికి, పార్టీకి అవసరం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. యువనేత రాహుల్‌గాంధీ ఏఐసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ద్రోణంరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంపై ప్రజల ఆశలు సన్నగిల్లాయని ఆదేసమయంలో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరిగిం దన్నారు. సరైన సమయంలో సరైన వ్యక్తి రాహుల్ గాంధీని ఏఐసీసీ అధ్యక్షులుగా చేయడం హర్షణీయమని ఆయన నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ శ్రేణులు నీరసించిపోయారని, భవిష్యత్తులో ఆ పార్టీ కనిపించకుండా పోతుందని అన్నారు. రాహుల్ నాయ కత్వంలో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని, ప్రధాన మంత్రిగా రాహుల్‌గాంధీని చూడబోతున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, లీగల్ సెల్ నాయకుడు వజ్జిపర్తి శ్రీనివాస్, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కె వెంగళరావు, పీసీసీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు కంటుమచ్చు తాతారావు, గుత్తుల శ్రీను, వుడా మాజీ చైర్మన్ పీఎస్‌ఎన్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఎం సత్యనారాయణ రాజు, జగ్గుపల్లి అప్పలరాజు, గొంపా గోవిందురాజు, కాండ్రేగుల మహాలక్ష్మునాయుడు, వురుకూటి అప్పల నాయుడు, కేపీ శివకుమార్, సునంద, పర్విన్‌ఖాన్, పోతినవరం, మరియాదాస్, పూడిమల్లేష్, ఎం దారప్ప, మైనార్టీ సెల్ చైర్మన్ హైదరాలి సింకా తదితరులు పాల్గొన్నారు.

19న ఉత్తరాంధ్ర కాంగ్రెస్ కార్యకర్తల సదస్సును విజయవంతం చేయండి అని బెహరా భాస్కరరావు పిలుపునిచ్చారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి సందర్భంగా మంగళవారం పోర్టు కళావాణి ఆడిటోరియలో జరగబోయే ఉత్తరాంధ్ర కాంగ్రెస్ కార్యకర్తల సదస్సును విజయవంతం చేయడానికి ప్రతికాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి సోమ వారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కార్యాలయం ముందు బాణసంచా పేల్చి మిఠాయిలు తినుపించుకుని సంబరాలు చేసుకున్నారు.





# విజయభాను సంపాదకీయం

## అపూర్వ ఘట్టం

నలుగురు కలుసుకుంటే అదొక పండుగ. సాయంకాలం బాలికలు చెమ్మచెక్కలాడటంలో ఆనందం ఎగిసిపడుతుంది. బతుకమ్మ పండగకు వచ్చిన ఆడిబిడ్డల ముచ్చట్లలో సంబురం పొంగిపొరులుతుంది. జమ్మి చేత పెట్టి ఆలింగనం చేసుకోవడంలో ఆత్మీయత ఉట్టిపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒకే వేదిక మీదికి తేవడం ఏమాత్రం నిష్ఫలంకాదు. ఈ మహాసభలు తెలుగు భాషా వికాసానికి బాటలు వేస్తుందనీ, తెలుగువారిలో సుహృద్భావాన్ని పెంచుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

భాగ్యనగరిలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం కావడం అపూర్వ ఘట్టం. ఐదు రోజుల పాటు సాగే ఈ భాషా సంబురాలకు దేశ విదేశాల నుంచి వేలాదిమంది సాహితీవేత్తలు, భాషాభిమానులు తరలి వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎంతోకాలం కాలేదు. కానీ అనతి కాలంలోనే అన్నిరంగాల్లో సమున్నతంగా నిలువడం విశేషం. రాష్ట్రమేర్పడి మూడేండ్లు దాటీ దాటడంతోనే తెలుగు భాషా పరిరక్షణ బాధ్యతనూ తలదాల్చి మహాసభలను నిర్వహిస్తున్నది. దేశ విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్న తెలుగు బిడ్డలతోపాటు, జాతీయ భాషలలో జ్ఞానపీఠ అవార్డు అందుకున్న సాహితీ మూర్తులను కూడా ఆహ్వానించి, సత్కరించాలని నిర్ణయించడం తెలంగాణ సౌహార్ద్రతకు, సంస్కారానికి నిదర్శనం. ఇప్పటి వరకు ప్రభుత్వాలు తెలుగు సభలను మొక్కుబడిగా నిర్వహించడంతో పాటు భాషా పరిరక్షణ పేర చేసిన ప్రకటనలన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి.

కానీ ఇప్పుడు ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు ముందే తెలుగు భాషా పరిరక్షణకు నిర్దిష్టమైన చర్యలను తీసుకుంటున్నట్టు తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రకటన సాహితీవేత్తల నుంచి హర్షధ్వానాలను అందుకున్నది. గ్రామ స్థాయి నుంచి సచివాలయం వరకు తెలుగుకు ప్రాధాన్యం కల్పించడం మొదలుకొని, ఇంటర్ వరకు తెలుగును తప్పనిసరి చేయడం వంటి నిర్ణయాలు సాహసో పేతమైనవి. మహాసభలలో చేసే సూచనలను, సలహాలను అమలు పరుచడానికి కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఐదు రోజులు మహా సభల ప్రాంగణం విద్వత్ గోష్ఠులతో కళకళలాడనుంది. పాట, కథ, కవిత, నవల, కథనం, వచనం వంటి భిన్న సాహితీ ప్రక్రియలపై చర్చోపచర్చలకు మహాసభలు వేదికవుతాయి. ఇప్పటికే అన్ని జిల్లాల్లోనూ భాషా సంబురాలు సాగడంతో తెలంగాణ అంతటా పండుగ వాతావరణం నెలకొన్నది.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా భాషాభిమానాన్ని పెంచేవిగా ఉన్నాయనడంలో సందేహం లేదు. మహాసభలు ప్రకటించిన నాటి నుంచి తెలుగు సాహితీవేత్తల పట్ల సమాజంలో గౌరవం ఇనుమడించింది. రాష్ట్రంలోని వేలాది మంది తెలుగు ఉపాధ్యాయులను మహాసభలకు ఆహ్వానించడం కూడా సముచితమైన నిర్ణయం. ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానాలు అందుకోవడంతో తెలుగు పంతుళ్ళ పట్ల సమాజంలో ఎనలేని గౌరవం పెరిగింది. ఒక్కసారిగా తెలుగు భాషావేత్తల పట్ల గౌరవం ఉట్టిపడే సామాజిక వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం సృష్టించగలిగింది. తెలుగు ఉపాధ్యాయులు మహాసభలు ఇచ్చిన స్ఫూర్తితో, ద్విగుణీకృత ఉత్సాహంతో భాషాబోధన కావిస్తారు. వీరి బోధనల మూలంగా మాతృభాషను గౌరవించే సంస్కారం గల కొత్త తరం ఆవిర్భవిస్తుంది. భాషా వికాసం ప్రభుత్వ కార్యక్షికమంగా కాకుండా, గ్రామాలలో, పట్టణాలలో సామాజిక ఉత్సవం మాదిరిగా మారడం హర్షణీయ పరిణామం.

సాహిత్యాభిమాని అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ భాషా పరిరక్షణకు సాగిస్తున్న కృషిని గుర్తించక విమర్శించే వారు ఎప్పుడూ ఉండనే ఉంటారు. కోట్లాది రూపాయలు పెట్టి మహాసభలు జరిపి సాధించేదేమిటని ప్రశ్నించేవారూ ఉన్నారు. కానీ రాష్ట్రం నలుమూలల నుంచి, దేశ విదేశాల నుంచి వేలాది మంది సాహిత్యాభిమానులు ఒక్క చోట చేరి చర్చిస్తే వచ్చే ఆలోచనలు, లభించే ప్రేరణ ఎన్ని కోట్లు పెట్టినా లభించదు. మహాసభలలో సాగే ఆత్మీయ పలకరింపులను కాసులతో కొలువలేము.

ఇతర రాష్ట్రాలలో మాదిరిగా కాకుండా తెలంగాణలో పండుగంటే అందరూ కలుసుకోవడం. నలుగురు కలుసుకుంటే అదొక పండుగ. అణగారిన తెలంగాణ సమాజం ఇప్పుడే అభివృద్ధి బాటను పట్టింది. సామ్రాజ్యాలకు, సాంస్కృతిక వికాసానికి పుట్టినిల్లయిన తెలంగాణ మళ్ళా గత వైభవాన్ని సంతరించుకుంటున్న సూచనలే ఈ ప్రపంచ తెలుగు మహాసభలు.

# సీపీఐపై బీజేపీ ఫైర్

తిరువనంతపురం : అమెరికాను తునాతునకలు చేస్తానంటూ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న ఉత్తరకొరియా నియంత కిమ్ జాంగ్ ఉన్ కేరళలో కనిపించారు. రాష్ట్రంలోని ఓ ప్రదేశంలో అధికార సీపీఐ పార్టీ బ్యానర్‌లో కిమ్ జాంగ్ ఉన్ ఫొటో కనిపించడం ఆదివారం కలకలం రేపింది. ఇందుకు సంబంధించిన ఫొటోను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తల వరుస హత్యలు జరుగుతోంది ఇందుకేనని అన్నారు. దేశంలోని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాలపై కిమ్ తరహాలో సీపీఐ అణు క్షిపణులను వేయదని ఆశిస్తున్నట్లు ట్విట్టర్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీపీఐ హత్యాకాండను సృష్టిస్తోందని ఆరోపించిన ఆయన.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాలను క్షిపణులను ఉపయోగించి నేలమట్టం చేయడం సీపీఐ తర్వాతి ఎజెండా కాకుండా ఉంటే బావుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# చర్చిలో ఆత్మాహుతి దాడులు.. ఐదుగురు మృతి

క్వెట్టా: పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి చెలరేగిపోయారు. కల్లోలిత బెలూచిస్థాన్‌లోని క్వెట్టా నగరంలోని ఓ చర్చిపై ఆత్మాహుతి బంబార్లు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు చనిపోగా.. 20మందికిపైగా గాయపడినట్టు సమాచారం అందుతోంది.

క్వెట్టా నగరంలోని జార్ఘూన్ రోడ్డులో ఉన్న బెథెల్ మెమోరియల్ మెథడిస్ట్ చర్చి లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు దిగారు. ఆత్మాహుతి బాంబర్లు చర్చిలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ ఆత్మాహుతి బాంబర్‌ను గేటు వద్దే భద్రతా దళాలు మట్టుబెట్టాయి. మరో బాంబర్ చర్చి ప్రాంగణంలోకి వెళ్లి తనను తాను పేల్చుకున్నాడు. దీంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు.

ప్రార్థనలు జరగాల్సిన ప్రాంతంలో క్షతగాత్రుల హాహాకారాలు మిన్నంటాయి. చర్చిలో మరికొంత ఉగ్రవాదులు నక్కి ఉండొచ్చునని భావిస్తున్నామని, ప్రస్తుతం ఉగ్రవాదుల ఏరివేతకు భద్రతా ఆపరేషన్ కొనసాగుతున్నదని బెలూచిస్థాన్ హోంమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ మీడియాకు తెలిపారు. ఆదివారం కావడంతో సహజంగా ఇక్కడి చర్చిలో 300 నుంచి 400 మంది ప్రార్థనలకు వస్తారని ఆయన తెలిపారు.

# హార్థిక్ పటేల్ సంచలన ఆరోపణలు



అహ్మదాబాద్: అత్యంత హోరాహోరీగా జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొద్ది గంటల్లో వెల్లడికానున్న నేపథ్యంలో పటీదార్ నేత హార్థిక్ పటేల్ సంచలన ఆరోపణలు చేశారు. గుజరాత్ ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (ఈవీఎంల)ను బీజేపీ ట్యాంపరింగ్ చేసే అవకాశముందని ఆయన అన్నారు. మొత్తం 17 జిల్లాల్లో ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి ఉండొచ్చునని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

బీజేపీ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హార్థిక్ పటేల్ వరుస ట్వీట్లలో సూచించారు. బీజేపీకి వ్యతిరేకంగా గుజరాత్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన హార్థిక్ పటేల్.. ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు చేయడంతో ఈ ట్వీట్లను పటీదార్లు (పటేల్ సామాజికవర్గం) సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున షేర్ చేసుకుంటున్నారు. ఇందులో ప్రజలను రెచ్చగొట్టే సందేశాలు కూడా ఉంటున్నాయి. వడోదరలోని కర్జాన్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సైతం ఎన్నికల ఫలితాలపై ప్రజలను రెచ్చగొట్టేరీతిలో వీడియో మెసేజ్ పోస్టు చేశారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే

ప్రజాగ్రహాన్ని చవిచూడక తప్పదని హెచ్చరిస్తూ ఆయన వ్యాఖ్యలు చేశారు.

హార్థిక్ వరుస ట్వీట్లలో ఏమన్నారంటే..

గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతే.. అది ఆ పార్టీ చేసుకున్న స్వయంకృతాపరాధం. బీజేపీ కేవలం ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం ద్వారానే గుజరాత్ ఎన్నికలను గెలువగలదు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో ఓడిపోయి గుజరాత్ ఎన్నికల్లో గెలువడం ద్వారా ఎవరికీ అనుమానాలు రాకుండా చూడాలని బీజేపీ చూస్తోంది.

# మైదానంలో కుప్పకూలిన క్రికెటర్

తిరువనంతపురం: కేరళలోని కాసరగాడ్‌లో స్టేడియంలోనే ఓ క్రికెటర్ గుండె పోటుతో కుప్పకూలాడు. బౌలింగ్ ఎండ్ నుంచి బంతి వేసేందుకు సిద్ధమవుతున్న క్రమంలో 20 ఏళ్ల పద్మనాభ్ అనే క్రికెటర్ ఉన్నపళంగా కిందపడ్డాడు.

తీవ్ర గుండెపోటుతో కుప్పకూలడంతో అంపైర్ సహా తోటి క్రీడాకారులు ఆస్పత్రికి తరలించేందుకు పూనుకున్నారు. గుండెపోటుకు గురైన పద్మనాభ్ స్పాట్‌లోనే మరణించినట్టు అధికారులు చెప్పారు. దీనికి సంబంధించి మంజేశ్వర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు సమాచారం. బౌలింగ్ చేసేందుకు సిద్ధమైన పద్మనాభ్ కుప్పకూలడాన్ని న్యూస్ 9 వెల్లడిస్తూ తన ఫేస్‌బుక్ ఫేజ్‌లో వీడియోను షేర్ చేసింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్‌లో వైరల్ అవుతోంది. 2015లో బెంగాల్ క్రికెటర్ అంకి కేసరి ఫీల్డింగ్ చేస్తూ సహచరుడిని ఢీ కొనడంతో తలకు గాయమై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అంతకుముందు 2014లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఫిల్ హ్యూస్ తలకు బౌన్సర్ తగలడంతో అతడని కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించినా ప్రాణాపాయం నుంచి కాపాడలేకపోయారు.

# వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డ బాలీవుడ్ నటి

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో రెండు స్టార్ హోటళ్లలో వ్యభిచారం చేస్తూ ఇద్దరు కథానాయికలు పట్టుబడ్డారు. తాజ్ డెక్కన్ హోటల్‌లో వ్యభిచారం జరుగుతోందనే పక్కా సమాచారంతో సికింద్రాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో ముంబయికి చెందిన బాలీవుడ్ నటి రిచా సక్సేనాతో పాటు ముంబయికి చెందిన వ్యభిచార నిర్వాహకుడు మోనిష్ కడాకియాను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరూ శుక్రవారం ముంబయి నుంచి వచ్చి గదులు బుక్ చేసుకున్నట్లు గుర్తించారు. కడాకియా ఆన్‌లైన్ ద్వారా విటులను ఆకర్షించి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరినీ పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో తాజ్ బంజారా హోటల్‌పై దాడులు నిర్వహించారు. హోటల్ 402 నంబర్ గదిలో వ్యభిచారం చేస్తున్న బెంగాలీ బుల్లితెర నటి సుబ్ర ఛటర్జీ, విటుడు వెంకటేశ్వరరావును అరెస్ట్ చేశారు. వ్యభిచార నిర్వాహకుడు జనార్దన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితుల నుంచి రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.

రెండు ఘటనలపై వ్యభిచార కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కవి సమయం

## పరిశుభ్ర ధరిత్రి


ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోేత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈళ్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం : 90636 22665

# పంచాంగం

మాసం : మార్గశిర; తిథి :అమావాస్య ఉ.10.58; జ్యేష్ఠ ఉ.6,50; మ.వ.3.42ల 5.28. | సోమవారం 18-12-2017

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగా నైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయోసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థ ల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అను కూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా



# సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మళ్లీ తెదేపాదే అధికారం: సభాపతి



రొంపిచర్ల : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా మళ్లీ అధికారంలోకి వస్తుందని ఏపీ సభాపతి కోడెల శివప్రసాదరావు అన్నారు. రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సభ నిర్వహించారు. సభాపతి కోడెల మాట్లాడుతూ తెదేపాలో కష్టపడి పనిచేసేవారికి సముచిత స్థానం ఉంటుం దన్నారు. 1983లో హోంమంత్రిగా రొంపిచర్ల వస్తే తనపై బాంబుల దాడి జరిగిందని దానిని కసీగా తీసుకుని అభివృద్ధితో మార్పు తెచ్చానని పేర్కొన్నారు. మూడున్నరేళ్లలో రొంపిచర్ల మండలంలో రూ.350 కోట్లు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సాగర్‌లో నీరు ఉన్నా నీరు ఇవ్వటంలేదని ప్రతిపక్షాలు చేసే అందోళనలో అర్థం లేదన్నారు. రైతులు ఇష్టం వచ్చిన పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జగన్ ఓర్వలేక పిటిషన్‌లు వేసి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రొంపిచర్లకు చెందిన సీనియర్ నేత సీతారామిరెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

రొంపిచర్ల మార్కెట్ యార్డులో రూ.60లక్షలతో నూతనంగా కోల్డ్ స్టోరేజీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని మార్కెటింగ్‌శాఖ మంత్రి డి.ఆదినారయణరెడ్డి తెలిపారు. అంతేగాక రూ.60లక్షలతో లింకురోడ్లు ఏర్పాటుకు నిధులు ఇస్తామని పేర్కొ న్నారు. నరసరావుపేట, జమ్మలమడుగు నియోజకవర్గాలు రెండు బాంబుల గడ్డలేనన్నారు. అయితే ప్రస్తుతం వాటి లో అభివృద్ధి చేయటం ద్వారా మార్పు సాధించినట్లు వివరించారు. ప్రజలు కూడా కష్టపడి పనిచేసేవారిని గుర్తించి ఎన్నుకోవాలన్నారు.

జగన్‌లాంటి వాళ్లు లక్ష మంది వచ్చిన చంద్రబాబు చేసే అభివృద్ధి ని అడ్డుకోలేరని జిల్లా తెదేపా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు చెప్పారు. మూడేళ్ల కాలంలో తెదేపా 38 ప్రాజెక్టులు కట్టించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించినట్లు వివరించారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి మాలాంటి వాళ్లకు ఆదర్శమన్నారు. తొలుత నూతన యార్డు ఛైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ కోటయ్య తదితరులతో మంత్రి ఆది నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. యువనాయకులు కోడెల శివరామ్, దివ్యాంగుల సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎంపీపీలు రామారావు, ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, కోటిరెడ్డి, బొడ్డపాటి పేరయ్య, వెంకటేశ్వరరెడ్డి , బ్రహ్మయ్య, వెన్నా బాలకోటిరెడ్డి, పి.జగ్గయ్య, కొండలు, ప్రముఖ వైద్యులు, వ్యవసాయశాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డీఎడ్ పరీక్షలు వెంటనే నిర్వహించాలి

## డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు .వి. శ్రీనివాసరావు డిమాండ్



విశాఖపట్నం : 2016 సంవత్సరం డిఎడ్ అభ్యర్థులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.వి. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016- 18 డీఎడ్ బ్యాచ్ అభ్యర్థులకు వచ్చే టెట్, డీఎస్సీకి అవకాశం కల్పించాలని కోరుతూ సమాఖ్య ఆధ్వర్యంలో అదివారం జివిఎంసీ ఎదురుగాగల గాంధీ విగ్రహం వద్ద భారీ ఎత్తున ధర్నా చెపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2016 డీఎడ్ బ్యాచ్ అభ్యర్థులకు 15 నెలలు కావస్తున్న పరీక్షలు నిర్వహించక పోవడంతో విద్యా సంవత్సరం నష్టపోయారన్నారు. దీంతో పాటు వచ్చే టెట్, డిఎస్సీకీ అవకాశం లేకుండా పోతున్నదని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి వెంటనే కలుగచేసుకొని డిఎడ్ పరీక్షలను వెంటనే నిర్వహించేలా తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం మాత్రం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు శ్రద్ధ చూపడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అభ్యర్థులు డివిఎస్ రత్నాకర్, సంవత్సరానికి డివైడి అభ్యర్థులకు కూడా అవకాశం వచ్చే విధంగా పరీక్షలను వెంటనే నిర్వహించి నోటిఫికేషన్‌లో చేయలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎస్ రత్నాకర్, సజీర్‌వుద్దీన్, సిఎచ్ ప్రవీణ్, బాలకృష్ణ, సన్యాసిరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్స్ రంగంలో మార్పులు

జేఎన్‌టీయూ : ఏరోజుకారోజు ఎలక్ట్రానిక్స్ రంగంలో మార్పులు వస్తున్నాయని, అధ్యాపకులు మరింత తర్ఫీదు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్స్ రంగంలో వస్తున్న మార్పులపై అధ్యాపకులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ అధ్యాపకులు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. 15ఏళ్ల కిందట ల్యాండ్‌ఫోన్ మాత్రమే ఉపయోగించాల్సి వచ్చేదన్నారు. తాజాగా స్మార్ట్ ఫోన్‌తో పాటు వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈసీఈలో జరుగుతున్న పరిశోధనల్లో భాగంగా సెమికండక్టర్ చిప్స్, వీఎల్ఎస్ఐ డిజైన్స్‌లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు ప్రహ్లాదరావు, ఆచార్య గిరిప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాఖపట్నం : అత్యంత వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ శ్రీరజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇరుసుమళ్ళ విష్ణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రజకులు అత్యంత వెనుకబడి ఉన్నారని తెలిపారు. కుల వివక్షతకు గురవుతున్న తమను ఎస్సీ జాబితాలో చేర్యకుండా రిజర్వేషన్ అవసరంలేని వారికి రిజర్వేషన్ కల్పిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న రజకులు టీడీపీ ఆవిర్భవించినప్పటి నుంచి ఆ పర్టీతోనే ఉంటున్నారని తమను ఎస్సీలో చేరుస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, ఇప్పుడు దానిని విస్మరించారన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేసి తమకి న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు పొన్నాడ మోహనరావు, బి. మోహనరావు, కలిదిండి చందు, వజ్జిపర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 18న నిరుద్యోగుల శిక్షణకు ఎంపిక

అనంతపురం : నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో మూడు మాసాల శిక్షణ ఎంపికకు సంబంధిత ప్రక్రియ ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు టీటీడీసీలో ఉంటుందని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ రామారావు చెప్పారు. సిస్కో సర్ఫ్ గ్లోబల్ సొల్యుయేషన్ ద్వారా టాలీపై మూడు నెలల శిక్షణ ఇస్తారు. ఇందుకు ఇంటర్, డిగ్రీ కామర్స్ చదివిన నిరుద్యోగులను ఎంపిక చేస్తారు. 18-30ఏళ్ల వయసు ఉండాలి.

# అందరినీ నడక వైపు మళ్లించాలి

## సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

గుంటూరు : ప్రతి రోజు నేనూ ఒక గంట వాకింగ్ చేస్తానని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రెండు రోజులు జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ వార్షిక కన్వెన్షన్‌ను ఆయన జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. వాకర్స్ ఇంట ర్నేషనల్ అధ్యక్షుడు చెలికాని సీతారామయ్య అధ్యక్షత వహించారు. సభాపతి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నడకదారులు ఇక్కడికి రావడం అభినందనీయమన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలను సైతం నడక వైపు మళ్లించేలా ప్రోత్స హించాలని కోరారు. ఎమ్మెల్సీ ఏఎస్.రామకృష్ణ మాట్లాడుతూ పలువురిని ప్రోత్సహించేలా ఇటు వంటి కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం బాగుందన్నారు. రమేష్ ఆసుపత్రి అధినేత, గుండె వైద్యులు పి.రమేష్ మాట్లాడుతూ నడకకు వెళ్లే వారికి అనారోగ్య సమస్యలు తక్కువని అయినా అప్రమత్తంగా ఉండాలన్నారు. అధ్యక్షత వహించిన చెలికాని సీతారామయ్య మాట్లాడుతూ విశాఖపట్నంలో ఒక క్లబ్‌గా ప్రారంభమె ఱ1,080 క్లబ్‌లుగా దేశ, విదేశాల్లో విస్తరించామని చెప్పా రు. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళ నాడు, ఒడిశా, సింగపూర్ నుంచి వాకర్స్ ప్రతిని ధులు పాల్గొన్నారు. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ప్రసాద్, ఫాస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రామానందం, ఏహెచ్ఎన్.వెంకట్రావు, పీవీపీ రాజు, ఎస్.కృష్ణ కుమారి, పద్మనాభరావు తదితరులు పాల్గొనగా పూర్వ అధ్యక్షులను అవార్డులు, శాలువాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ముగిసిన సప్తాహ అఖండ శ్రీదుర్గా నామ సంకీర్తన

ఇంద్రకీలాద్రి : భవానీ దీక్షాల విరమణ సందర్భంగా జగన్మాత సన్నిధిలో ఏర్పాటు చేసిన సప్తాహ అఖండ శ్రీదుర్గానామ సంకీర్తన కార్యక్రమం ముగిసింది. కనకదుర్గమ్మ సన్నిధిలో మల్లికార్జున మహా మండపం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వారం రోజులపాటు నిర్వహించిన శ్రీదుర్గానామ సంకీర్తనలో 12 భక్త బృందాలకు చెందిన 1980 మంది సభ్యులు జగన్మాతను కీర్తించారు. చివరి రోజున అమ్మవారికి దివ్యనీరాజన మంగళహారతి సమర్పించారు.

# తిరుపతిలోనూ సర్వదర్శనం టోకెన్లు

## తిరుమల తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



తిరుమల : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సర్వదర్శనం భక్తులకు తిరుపతిలోనూ టోకెన్ల జారీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పునరుద్ఘా టించారు. తిరుమలలో జేఈవో శ్రీనివాసరాజుతో కలిసి సమయ నిర్దేశిత సర్వదర్శనం కౌంటర్లను ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సాధారణ రోజుల్లో నిత్యం 65 వేల నుంచి 75 వేల మంది భక్తులు తిరుమలకు వస్తున్నారని, వీరికి స్వామివారి దర్శన నిరీక్షణ సమయం 10 గంటల వరకు ఉంటుందని వివరించారు. రద్దీ భారీగా పెరిగే పక్షంలో 20 నుంచి 24 గంటల సమయం వేచి ఉండాల్సి వస్తోందన్నారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే సమయాన్ని తగ్గించాలని ఎక్కువ మంది భక్తులు అభిప్రాయ సేకరణలో తెలిపినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో నిర్ణీత సమయంలో శ్రీవారి దర్శనం కల్పించేందుకు సమయ నిర్దేశిత సర్వదర్శనం విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. సర్వదర్శనం కౌంటర్ల ఏర్పాటు కోసం జేఈవో శ్రీనివాసరాజు నేతృత్వంలో అధికారులు 15 రోజులుగా నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సర్వదర్శనం టోకెన్ల జారీకి ఏర్పాటు చేసిన కేంద్రాల నిర్మాణాన్ని ఈవో పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. టోకెన్ల జారీకి అనువుగా నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ లోపభూయిష్టంగా పనులు జరిగాయని వ్యాఖ్యానించారు. ప్రయోగాత్మక పరిశీలన సందర్భంగా అధికారులకు ఈవో పలు ప్రశ్నలు వేశారు. సర్వదర్శనం కౌంటర్లలో విధులు కేటాయించిన సిబ్బందికి తిరుమల అన్నమయ్య భవనంలో అవగాహన తరగతులు నిర్వహించారు.

ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 11, మధ్యాహ్నం 3 గంటలకు బృందాల వారీగా టోకెన్ల జారీపై శిక్షణ ఇచ్చారు. తితిదే ఎస్ఈలు రామచంద్రారెడ్డి, వేంకటేశ్వర్లు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో కోదండ రామారావు, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో వేణుగోపాల్, వీఎస్‌వో రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి



రాజానగరం : మహిళలు ఆత్మవిశ్వాసంతో అవకాశాలు అందిపుచ్చుకోవాలని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన మెగా జాబ్‌మేళాలో చివరి రోజైన శనివారం ప్రత్యేకించి మహిళా నిరుద్యోగులు, దివ్యాంగులకు మాత్రమే ఇంటర్వ్యూలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగార్థులనుద్దేశించి ఎస్పీ రాజకుమారి మాట్లాడుతూ అనుకున్నది సాధించాలంటే సానుకూల దృక్పథం అవసరమన్నారు. వెళ్లిన ప్రతి ఉద్యోగం మనకు వస్తుందని ఆశపడటం కరెక్ట్ కాదని, ప్రయత్న లోపం లేకుండా పని చేయాలన్నారు. ఉపకులపతి ఆచార్య ముత్యాలునాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా అయిదు రోజులు ఉద్యోగమేళా నిర్వహించామన్నారు. మహిళలు, దివ్యాంగులకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఆదరణ బాగా వచ్చిందన్నారు. అన్ని రంగాలలో అమ్మాయిలు ముందుండాలన్నారు. శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఉద్యోగ మేళాను ప్రణాళికాబద్ధంగా నిర్వహించామన్నారు. కాల్‌లెటర్లు అందుకున్న వారంతా నిర్ణీత సమయంలోగా ఉద్యోగాలలో చేరాలన్నారు. అనంతరం వికాస డైరెక్టర్ వి.ఎన్.రావు మాట్లాడుతూ ఈ మేళాలో అయిదో రోజు 1,350 ఉద్యోగావకాశాలు ఉండగా 1,307 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరిలో 90 మంది దివ్యాంగులున్నారన్నారు. 944 మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. మొదటి మూడు రోజుల్లో ఎంపికకాని వారిలో నైపుణ్యలేమిని గుర్తించి నాలుగో రోజు శిక్షణ ఇచ్చి ప్లేస్‌మెంట్స్ కల్పించే సంస్థలను రప్పించామన్నారు. ఎన్.బి.ఐ, హెచ్.సి.ఎల్, ఐ.సి.ఐ.సి.ఐ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, టి.సి.ఎస్, ఐ.ఎఫ్.ఎల్, ఎక్సిడ్ లైఫ్, ఐ.టి.సి వంటి ప్రముఖ కంపెనీలు దీనిలో ఉద్యోగమేళాలో పాల్గొన్నాయన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, వికాస డైరెక్టర్ వి.ఎన్.రావు అందజేశారు. కార్యక్రమ నిర్వహణకు స్థలం కేటాయించి, వలంటీర్లను ఏర్పాటు చేసి సహకరించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముత్యాలునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు వంకా మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా రంగుల ప్రపంచం కాదు అదొక బ్లాక్ అండ్ వైట్ విషాదం

## రైటర్స్ అకాడమీ, జైనీ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సినీవాలి నవల సమీక్ష



విశాఖపట్నం : సినిమా రంగుల ప్రపంచం కాదని అదొక బ్లాక్ అండ్ వైట్ విషాదమని ప్రముఖ నిర్మాత, కవి, దర్శకుడు ప్రభాకర్ జైనీ అన్నారు. సాహితీ కార్యక్రమాలను చేపడుతూ, సాహితీ వేత్తలను ప్రోత్సహిస్తున్న రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో మరో కార్యక్రమం చేపట్టారు. సినిమా రంగంలో జరుగుతున్న పరిణామాలపై రాసిన సినీవాలీ నవలపై రైటర్స్ అకాడమీ, జైనీ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ మనం చూస్తున్న ఆడియోఫంక్షన్లు, రిలీజ్ వేడుకులు, పెద్ద పెద్ద భవంతులు సినిమారంగంలో వున్న కేవలం 2శాతం మందివేనన్నారు. మిగతా 98 శాతం మంది అన్ని విధాలుగా తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక హీరో కొందరి చెప్పుచేతలలో వుంటూ, వ్యసనాలకు బానిసై ఎలా దుర్భరంగా తయారవుతాడో, కృష్ణానగర్‌లో నివసిస్తున్న లక్షల మంది సినీ కార్మికులు తినడానికి కూడా ఎలా ఇబ్బందులు పడుతున్నారో తన పుస్తకంలో వివరంగా రాసాననారు. క్రైం, మాఫియా, లైంగిక వేధింపులు, రాజకీయం ఇవన్నీ కలిస్తేనే సినిమా అన్నారు. ఒక సామాన్యవ్యక్తి సినిమాను ఆస్కార్ అవార్డుస్థాయికి ఎలా తీసుకెళ్ళాడో వివరించానన్నారు. అతి కొద్ది మంది చేతుల్లో సినిమా రంగంలో24విబాగాలు కబ్జాచేయబడ్డాయన్నారు.వారిపై వ్యతిరేకంగా రచనలు చెయ్యడానికి ప్రచురించడానికి దైర్యం కావాలన్నారు.తాను రచించిన రచనలను దైర్యంగా ప్రచురించిన పత్రికా యాజమాన్యానికి, ఈకార్యక్రమం ఏర్పాటుచేసిప్రోత్సహించిన రైటర్స్ అకాడమీకి అభినందనలు తెలిపారు. తను రచించిన పుస్తకంపై విశాఖలో సమీక్ష నిర్వహించడం అదృష్టంగా బావిస్తున్నానని తెలిపారు. రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకులు వి.వి. రమణమూర్తి మాట్లాడుతూ విరివిగా సాహిత్య కార్యక్రమాలు ప్రతి ఆదివారం రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సాహితీవేత్తలను ప్రోత్సహించడానికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. సినిమారంగంలో వృద్ధి చెందిన వారికంటే పాడైన వారే ఎక్కువగా వుంటారన్నారు. సినిమావారు తెరపై ఎలా వుంటారు.. నిజజీవితంలో వారి స్వభావాలు, జీవితాలు, బాధలు, ఇబ్బందులు ఎలా వుంటాయో కళ్ళకు కట్టినట్లు రచయిత జైనీ పుస్తకంలో రాశారన్నారు. జైనీ 5వేల నవలలు చదివిన తరువాత ఈపుస్తకాన్ని రాశారని, రచయితకు ముందు చదవడం అలవాటవ్వాలన్నారు. 2018 నుంచి జిల్లాలోని ప్రతీ పాఠశాలకు వెళ్ళి రాయడం, చదవడంపై విద్యార్థులకు మక్కువ పెరిగేలా పలు అవగాహన కార్యక్రమాలు రైటర్స్అకాడమీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. రచయిత చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ కమర్షియల్ లేకుండా క్లాసికల్ రాయడం ప్రస్తుత రోజుల్లో చాలా కష్టమని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సినిమా రంగంలోకి ప్రవేశించాలనుకున్నవారు ఈపుస్తకాన్ని చదివిన తరువాత మాత్రమే వెళ్ళాలని సూచించారు. రచయిత ఎంవిజే భువనేశ్వరరావు మాట్లాడుతూ జీవితంలో డబ్బులేకపోవడం లోటుకాదని, ప్రేమించేవారు లేకపోవడం నిజమైన లోటన్నారు. గురజాడకు కన్యాశుల్కం, శ్రీశ్రీకి మహాప్రస్థానంలా జైనీకి సినీవాలి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. విద్యావేత్త సింధూర మాట్లాడుతూ జైనీ రాసిన లక్ష్యం పుస్తకంలో సివిల్స్ పోటీపరీక్షలకు శిక్షణతీసుకునే విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొని గమ్యాన్ని ఎలా చేరుకోవాలో సవివరంగా రాశారని, తనకు ఆ రచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు. వినోదానికి ప్రదానం సినిమాలని, తెరవెనుక సినిమాని ఈపుస్తకంలో రచయిత పూర్తిగా వివిరించారన్నారు. జర్నలిస్ట్, రచయిత బిక్కి. కృష్ణ మాట్లాడుతూ నిజం చెప్పాలంటే ధైర్యం వుండాలన్నారు. మనిషి జంతు తత్వం నుంచి మానవత్వానికి, మానవత్వం నుంచి దైవత్వానికి మారడానికి సాహిత్యం దోహదపడుతుందన్నారు. రైటర్స్ అకాడమీ ఆపేరులో ఏ అసోసియేషనో అని కాకుండా అకాడమీ అని పెట్టి వారి గొప్పతనాన్ని చాటుకున్నారని వివి రమణమూర్తిని అభినందించారు. జైనీ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్‌లో రైటర్స్అకాడమీ ని కలుపుకుని ఈప్రాంతంలో మరిన్ని సాహితీ కార్యక్రమాలు చేస్తామన్నారు. ప్రముఖ విమర్శకుడు,రచయిత రామతీర్థ మాట్లాడుతూ సినిమాలు, రాజకీయాలు మనిషి మెదడులో చిరకాలం వుంటాయన్నారు. ఏక కాలంలో భాషతో సంబంధం లేకుండా కోట్లమందిని ప్రభావితం చేసే శక్తి ఒక్క సినిమాకే వుందన్నారు. గొప్ప సామాజిక మాధ్యమం సినిమా అని అన్నారు. 3వేల పేజీల్లో రాయాల్సిన విషయాన్ని కేవలం 336 పేజీలలో రాసిన మేధావి జైనీ అని కొనియాడారు. కాగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను, ప్రముఖులను మేడపాటి.మస్తాన్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ప్రసంగాల అనంతరం వక్తలను రైటర్స్ అకాడమీ, జైనీ ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ తరుపున రమణమూర్తి, జైనీ చిరు జ్ఞాపికలు, శాలువలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, సభ్యులు దాడి రవికుమార్, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు సతీష్, సాహితీ ప్రేమికులు పాల్గొన్నారు.

### ఓవరాల్ ఛాంపియన్ అనంత

అనంతపురం : జిల్లా అంతర్ కళాశాలల ఓవరాల్ ఛాంపి యన్‌షిప్ టైటిల్‌ను అనంత పాలిటెక్నిక్ కళాశాల జట్టు కైవసం చేసుకుంది. అథ్లెటిక్స్, గేమ్స్‌లో ఈ జట్టు చక్కటి ప్రతిభ చాటింది. వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచింది. ఇంటెల్ ఇంజినీరింగ్ కళాశా లలో జరిగిన ఫైనల్ పోటీల్లో ఆ జట్టు ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలపై గెలిచింది. కబడ్డీ పోటీల్లో పీవీకేకే కళాశాల జట్టు విజేతగా నిలిచింది.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

# బరువు తగ్గించే కొబ్బరినూనె!



కొబ్బరినూనె సాధారణంగా ప్రతి ఇంటిలోను వాడుతూంటారు. కొబ్బరి నుండి తీసే ఈ నూనెలో అనేక ఔషధ మరియు ఆహార ప్రయోజనాలున్నాయి. కొబ్బరినూనెతో అనేక వంటకాలు కూడా చేస్తారు. కొబ్బరి చెట్లు అధికంగా వుండే కేరళ వంటి రాష్ట్రంలో కొబ్బరినూనె వాడకం ఎంతో విరివిగా చేస్తారు. కొబ్బరినూనె దాని రుచికే కాక, బరువును తగ్గించేందుకు కూడా వాడతారు. బరువు తగ్గాలనుకునేవారికి సరైన వంట నూనె కొబ్బరినూనె. మరి కొబ్బరి నూనె బరువును ఎలా తగ్గిస్తుందనే అంశంపై కొన్ని వాస్తవాలు పరిశీలించండి.

**బరువు తగ్గేటందుకు కొబ్బరినూనె వాడకం ..**

1. కొబ్బరి నూనె తేలికగా జీర్ణం అవుతుంది. దానికి కారణం అందులో ఫ్యాటీ యాసిడ్లు తక్కువ కనుక తేలికగా జీర్ణం అయిపోతుంది. శరీరంలో కొవ్వు నిల్వలు ఏర్పడకుండా కూడా వుంటుంది.
2. కొబ్బరినూనెలోని ట్రిగ్లీ సెరైడ్స్ జీవక్రియను పెంచి, ఫ్యాటీ యాసిడ్లను శక్తిగా మారుస్తాయి.
3. కొబ్బరి నూనె వాడకం ద్వారా మీరు తినాలనే కోరికలను తగ్గించుకోగలరు. ఈ నూనెలో కార్బోహైడ్రేట్లు అధికం. కేలరీలు అధికంగా వుండి ఆకలిని నియంత్రిస్తాయి.
4. బరువు తగ్గాలంటే మీ ఆహారంలో కొబ్బరి నూనె తప్పక చేర్చండి. వంటనూనెలలో ఆహారాలు వేయించే బదులుగా కొబ్బరి నూనె లో వేయించి మార్పు గమనించండి.
5. మీ లోని జీవ క్రియ పెంచేటందుకుగాను వ్యాయామానికి ముందు ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనె ఒక గ్లాసు వేడి నీటిలో వేసి తాగితే బరువు కూడా తగ్గుతుంది.
6. కొబ్బరినూనె జీర్ణక్రియ మెల్లిగా జరిగేలా చేసి ఆకలి లేకుండా చేస్తుంది. అంతేకాదు రక్తంలోని బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది.
7. బరువు పెరగటం, ఆకలి, అలసటలకు సంబంధించిన కేండిడా అనే ఒక ఈస్ట్ ను కొబ్బరినూనె అరికడుతుంది.
8. కొబ్బరినూనెనుండి ప్రయోజనాలు అధికంగా పొందాలంటే, దానిని రీఫైన్ చేయరాదు. స్వచ్ఛమైన కొబ్బరి నూనెను మాత్రమే వాడాలి. కనుక బరువు తగ్గాలనుకునేవారు తమ ఆహారంలో రుచికరమైన కొబ్బరినూనె చేర్చి బరువు, ఆరోగ్యం రెండూ పొందవచ్చు.

# హైబీపీ తగ్గించే కిస్‌మిస్

ఎండుద్రాక్షలో విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీయాక్సిడెంట్లు, పీచు వంటివి రక్తహీనతను దరిచేరనివ్వవు. ఎండుద్రాక్షలకు జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తి ఉంది. వీటిని క్రమం తప్పకుండా రోజుకు ఆరు లేదా ఐదింటిని తీసుకుంటే.. చిన్న పేగులోని వ్యర్థ పదార్థాలను సులభంగా వెలివేసినవారమవుతాం. ఎండుద్రాక్షల్లోని పీచు కడుపులోని నీటిని పీల్చేస్తుంది. తద్వారా విరేచనాలు వంటి ఉదర సంబంధిత రుగ్మతలను దూరం చేస్తుంది. ఇవి రక్త హీనతకు మంచి మందుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా స్త్రీల కు ఇది ఎంతో ఉపయోగం.

వీటిలో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం ద్వారా బక్కపలచగా ఉన్నవారు తీసుకోవచ్చు. తద్వారా బరువు పెరుగుతారని న్యూట్రీషన్లు చెప్తున్నారు. క్రీడాకారులు తన శరీరానికి బలం చేకూర్చుకోవాలంటే.. ఎండుద్రాక్షల్ని తీసుకోవడం మంచిది. ఎండుద్రాక్షల్లోని ధాతువులు, కొలెస్టరాల్, విటమిన్లు, పీచు వంటివి శరీరానికి పోషకాలను అందిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

వీటిలోని యాంటీయాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను దూరం చేస్తాయి. హైబీపీని నివారిస్తాయి. గుండెను పదిలంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షల్లో పొటాషియం రక్తనాళ్లాల్లో ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా వీటిలో విటమిన్ బి కాంప్లెక్స్, ఐరన్ ఉండటం ద్వారా రక్తకణాల ఉత్పత్తికి ఎంతగానో ఉపకరిస్తాయి.



ద్రాక్ష పండ్లను ఎండబెట్టినప్పుడు, ఎండు ద్రాక్ష తయారవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తిఅయ్యే ద్రాక్షలో 80 శాతం పంటను వైన్ తయారీలో వాడుతారు. ఏడు శాతాన్ని ఎండు ద్రాక్షగా మలుస్తారు. మిగిలిన, శాతాన్ని మాత్రమే తాజాగా తినడానికి గాని జ్యూస్ తీసి వాడుకోవటానికి గాని వాడుతారు. మంచి పోషకాహర విలువలు కలిగి ఉం టాయి. కొన్ని రకాల వ్యాధులు సోకినప్పుడు ఇవి ఉత్తమ ఆహారంగా ఉపయోగ పడుతాయి

సంతానం లేని స్త్రీలు కిస్‌మిస్ పండ్లు తింటే అండాశయములోని లోపాలు తొలగి సంతానము కలుగుతుంది. మహిళలు ప్రతిరోజూ కిస్‌మిస్ పండ్లు తినుటవలన యూరినల్‌లో ఆమోనియా పెరగకుండా రాళ్ళు చేరకుండా కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కిస్‌మిస్ పండ్లను తరుచుగా తినడం వలన శరీరములో పులుపును స్వీకరించే శక్తిగల ఆమ్లాలను సమానం చేసి జ్వరము రానీయకుండా చేస్తుంది. 200 మిల్లిగ్రాముల పాలతో 50 గ్రాముల కిస్‌మిస్ పండ్లు తినడం వలన నరాల నిస్సత్తువ, రక్తపోటు దీర్ఘకాల వ్యాధులు నయమవుతాయి.

అలాగే రక్తం శుభ్రపడటానికి నరాలకు బలము చేకూరటానికి పది కిస్‌మిస్ పండ్లను నీళ్ళలోవేసి బాగా వుడకబెట్టి గుజ్జుగా వేసి తాగడం చేయాలని న్యూట్రీషన్లు సూచిస్తున్నారు. పిల్లలు రాత్రపూట పక్క తడుపుతుంటే వారికి వారంపాటు ప్రతిరోజూ రాత్రి రెండు ఎండు ద్రాక్ష పొలుకులను ఇవ్వండి. ఈ వారంలో వారికి చలవచేసే వస్తువులు, పెరుగు, మజ్జిగలాంటి పదార్థాలను ఇవ్వకండి. దీంతో పక్క తడిపే అలవాటునుంచి ఉపశమనం కలుగుతుంది.

గొంతు వ్యాధితో బాధపడేవారు ఎండు ద్రాక్షను తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది . ఎందుకంటే ఈ ఎండు ద్రాక్ష శరీరంలోని శ్వాసనాళికలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. దీంతో ఉపశనం కలుగుతుంది మలబద్ధకంతో బాధపడేవారు ప్రతిరోజూ రాత్రపూట పడుకునేముందు ఎండుద్రాక్షతోబాటు సోంపును కలిపి తీసుకుంటే మలబద్ధకంనుంచి ఉపశమనం కలుగుతుంది. ఎండు ద్రాక్షను బాగా వేడి చేసిన నీళ్ళలో నానబెట్టి తర్వాత పిల్లలకు ఇస్తే వారిలో జీర్ణశక్తి బాగా వృద్ధి అవుతుంది. కాకపోతే నానబెట్టే ముందు వీటిని పొడిగా చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పండ్లలోని రసం నీటిలో బాగా కలిసి పోయి పిల్లలకు పోషకాలు అందుతా యి. వీటిల్లో ఇనుము అధికంగా ఉండటం వల్ల రక్తంలోకి ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరగా చేరుతుంది.

ఇవి రక్త హీనతకు మంచి మందుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా స్త్రీలకు ఇది ఎంతో ఉపయోగం.

# కాఫీతో గుండెకు చేటు

యాంత్రిక జీవితంలో కాస్తంత రిలీఫ్ కోసం దమ్ము (పొగ తాగడం) కొట్టడం, ఘుమఘుమలాడే ఓ మంచి కాఫీ లేదా టీ సేవించడం సహజంగా చేస్తుంటాం. ఈ రెండింటిలో పొగ వల్ల కలిగే హాని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అదేసమయంలో వెచ్చగా గొంతులోకి జారుతూ సేదతీర్చే కాఫీ సేవనంతో కాస్తంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా కొందరు వ్యక్తులు అల్పాహారం తీసుకున్న తర్వాత కాఫీ సేవిస్తుంటారు. అలాగే, రోజువారీ విధుల్లో భాగంగా కాస్తంత ఒత్తిడికి గురైనపుడు కూడా కాఫీని తాగుతుంటారు. వాస్తవానికి ఒక రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తీసుకునే కాఫీ ప్రియులు అదనంగా మరో కప్ తీసుకుంటే ఆనారోగ్యానికి ముప్పు తథ్యమని తాజాగా నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. కప్పుల కొద్ది కాఫీ తాగే వారిలో కెఫీన్ ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఇది రక్తపు పోటును పెంచుతుందని తద్వారా ధమనులు మొద్దుబారుతుందన్నారు. పైపెచ్చు.. గుండె వేగాన్ని పెంచే ఒత్తిడి హార్మోన్ స్థాయిలను పెంచుతుందన్నారు. ఈ విషయం అమెరికాకు చెందిన హార్వర్డ్ మెడికల్ స్కూల్ నిపుణులు 400 మందిపై గుండెపోటు బాధితులపై జరిపిన సర్వేలో వెల్లడైనట్టు డైలీ టైమ్స్ పత్రిక పేర్కొంది.

# తింటూనే బరువు తగ్గండి..!



కొవ్వు పదార్థాలు ఉన్న ఆహారం తినడం మానేస్తే బరువు తగ్గొచ్చని మనలో అధిక శాతం మంది భావిస్తారు. కేవలం భావించడమే కాదు ఆ కోవలోనే ఆహారపు అలవాట్లను కూడా మార్చుకుంటారు. అయితే అలా మార్చుకోకుండా కొవ్వులు ఉన్న పదార్థాలను తింటూనే సులభంగా అధిక బరువును తగ్గించుకోవచ్చు కూడా. అలాంటి ఆహారం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

చేపలు...

చేపల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరానికి అందే క్యాలరీలను నియంత్రణలో ఉంచే లెప్టిన్ అనే హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. అయితే చేపలను వేపుడుగా కాకుండా ఉడకబెట్టి తింటేనే ఎక్కువ ఫలితం ఉంటుంది.

నిమ్మజాతి పండ్లు...

నిమ్మ, ద్రాక్ష, నారింజ, బత్తాయి, జామ తదితర పండ్లతోపాటు టమాటాల్లో సి విటమిన్, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. శరీరంలోని కొవ్వును కరిగించే పలు రసాయనాలను సి విటమిన్ ఉత్పత్తి చేస్తుంది. వీటిని తక్కువ మొత్తంలో తీసుకున్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపటి వరకు ఆకలి వేయదు. ఇది బరువు తగ్గేందుకు ఉపయోగపడుతుంది.

## ఆరోగ్యం



ఆకుపచ్చని కూరగాయలు...

ఆకుపచ్చని రంగులో ఉండే పాలకూర, బ్రకోలి వంటి వాటిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజ లవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీంతో ఈ కూరగాయలను కొద్దిగా తిన్నప్పటికీ వెంటనే ఆకలి వేయదు. తక్కువ మొత్తంలో క్యాలరీలు లభిస్తాయి. ఆహారం జీర్ణం అయ్యే సమయంలో ఆ క్యాలరీలు కూడా ఖర్చుయిపోతాయి. కొవ్వు సమస్య అసలు దరి చేరదు. ఇది కూడా బరువు తగ్గేందుకు దోహదపడుతుంది.

పాప్‌కార్న్...

జంక్ ఫుడ్ ఎక్కువగా తినేవారికి పాప్‌కార్న్‌ను ఓ చక్కటి ఆప్షన్‌గా చెప్పవచ్చు. ఎందుకంటే దీంట్లో ఫైబర్ ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా పేరుకుపోయిన కొవ్వును కరిగించే పని పడతాయి.

ఓట్స్...

ఓట్స్‌లో ఉండే సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్స్ వల్ల అవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. దీని వల్ల ఓట్స్‌ను తింటే త్వరగా ఆకలి వేయదు. కొద్దిగా తిన్నా కూడా కడుపు నిండిన భావన కలుగుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇవి చాలా మంచి చేస్తాయి. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. వెన్న తీసిన పాలు, పెరుగులో ఓట్స్‌ను వేసి ఉడికించి తింటే ఇంకా చక్కని ఫలితం ఉంటుంది.

బాదం పప్పు, వాల్‌నట్స్...

శరీరానికి అవసరమయ్యే అన్ని రకాల పోషకాలను ఇవి రెండూ అందిస్తాయి. వీటిని నిత్యం తగిన మోతాదులో తీసుకుంటే శక్తికి శక్తి లభిస్తుంది. దీంతోపాటు కొవ్వు కూడా దరి చేరదు.

వెన్న తీసిన పాల ఉత్పత్తులు...

కొవ్వు కణాలను కరిగించే శక్తి వెన్న తీసిన పాల ఉత్పత్తులకు ఉంది. ఎందుకంటే వీటిలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఈ పోషక పదార్థం లోపిస్తే అధిక బరువు సమస్య వచ్చేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుంది.

బీన్స్...

ప్రోటీన్లు, ఫైబర్ వంటివి వీటిలో ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆలస్యంగా జీర్ణమవుతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

తృణధాన్యాలు...

జొన్నలు, సజ్జలు, రాగులు తదితరాలు తృణధాన్యాల జాతికి చెందుతాయి. ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలోకి నెమ్మదిగా గ్లూకోజ్‌ను విడుదల చేస్తాయి. దీంతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు జరుగుతుంది. ఇవి బరువు తగ్గేందుకు కూడా ఉపయోగపడతాయి.

# చిన్నారుల్లో చెవుడుకు కారణాలు



కొందరిలో పుట్టుకతోనే, తల్లి గర్భంలో ఉన్నప్పుడు వాడిన మందులు, ఇన్‌ఫెక్షన్లు, పిండం అభివృఎద్ధి చెందడంలో మార్పులు రావడం లాంటి కారణాల వల్ల లోపాలతో పుట్టవచ్చు. రుబెల్లా, టాక్సోప్లాస్మోసిస్, సైటోమెగాలో వైరస్, సిఫిలిస్ (తల్లిదండ్రుల ద్వారా సంక్రమించే వ్యాధి), హెర్పిస్ సింప్లెక్స్, గవదబిళ్లలు, తట్టు, మెదడువాపు లాంటి ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు చిన్నారుల్లో చెవుడుకు కారణమవుతాయి. ఇంకా మరికొన్ని కారణాలు తెలుసుకుందామా..

- స్ట్రెప్టోమైసిన్, ఫ్రూసిమైడ్, జెంటామైసిన్ లాంటి మందులు,
- రేడియేషన్, అల్ట్రాసౌండ్ లాంటి పరీక్షలు, ప్రసవ సమయంలో హైపోక్సియా, హైపర్‌బిలిరూబినిమియా (తల్లిదండ్రుల రక్తం సరిపడని కారణంగా వచ్చే వ్యాధి), -అతితక్కువ బరువుతో (15 వందల గ్రాముల కన్నా తక్కువ) పుట్టడం,
- తల, మెడ, చెవి సరిగ్గా ఉండాల్సిన రీతిలో లేనప్పుడు,
- కుటుంబంలో ఎవరికైనా చెవుడు ఉండటం ,
- డౌన్స్ సింద్రోమ్, మార్‌ఫాన్స్ సింద్రోమ్, గోల్డెన్ హార్స్ సింద్రోమ్, పియరీ రాబిన్స్ సింద్రోమ్ లాంటి జన్యుసంబంధ వ్యాధులు చెవుడుకు కారణమవుతాయి. - ఆస్టియోజెనిసిస్ ఇంపర్‌ఫెక్టా, ఆస్టియోస్క్లోరోసిస్ లాంటి ఎముకల వ్యాధి వల్ల చెవిలోని ఎముకల గొలుసులో కంపనాలు ఏర్పడవు. దానివల్ల శబ్దం లోపలి చెవికి చేరదు.
- సెక్రిటరీ డైటిస్ మీడియా వల్ల మధ్యచెవిలో నీరు లేదా జిగురు లాంటి పదార్థం చేరుతుంది. శబ్ద ప్రకంపనాలు లోపలి చెవికి అందక సరిగ్గా వినపడదు. - వెలుపలి చెవి లేదా మధ్యచెవిలో గానీ ఇన్‌ఫెక్షన్ వల్ల చీము చేరి రంధం ఏర్పడుతుంది. తద్వారా వినికిడి శక్తి దెబ్బతింటుంది.
- చెవికి దెబ్బలు తగిలినప్పుడు సాధారణంగా కర్ణభేరి పగిలిపోవడమో, ఎముకల గొలుసు అస్తవ్యస్తం కావడమో జరుగుతుంది. తల ఎముకలు చిట్లిపోవచ్చు. ఇలాంటప్పుడు వినికిడి పోతుంది.- గింజలు, పూసలు, పుల్లల లాంటివి పిల్లలు తెలియక చెవిలో పెట్టుకుంటుంటారు. దీనివల్ల కూడా వినికిడి పోయే ప్రమాదం ఉంది.

**పరిష్కారాలు:**

వెలుపలి చెవి పూర్తిగా లేని పిల్లల్లో మధ్యచెవి, లోపలి చెవి సరిగ్గా పనిచేస్తుందో లేదో ముందు పరిశీలిస్తారు. అవి బాగానే ఉంటే ప్లాస్టిక్ సర్జన్, ఇఎన్‌టి సర్జన్ కలిసి బయటిచెవిని, చెవినాళాన్ని కృఎత్రిమ పదార్థాలతో గానీ, శరీరంలోని ఇతర పదార్థాలతో గానీ రూపొందించి శబ్దం మధ్యచెవికి అందేవిధంగా చేస్తారు. తద్వారా వినగలుగుతారు. చెవిలో పెట్టుకునే గింజలు, పూసలు, పిన్నులు, దూది, స్పాంజి, పెన్సిల్ ముక్కలు, లేదా కీటకాలు చేరడం వల్ల వినికిడి తగ్గిపోతు ముందుగా కర్ణభేరికి అపాయం కలుగకుండా వాటిని బయటకు తీస్తారు. ఇలాంటప్పుడు ఏమాత్రం అజాక్షిగత్తగా ఉన్నా వినికిడి శక్తి మొత్తం పోవచ్చు. చెవిలో ఇన్‌ఫెక్షన్లు చేరినప్పుడు సకాలంలో మందులు వేయడం, డ్రెస్సింగ్ చేయడం జరగాలి.

కొన్నిసార్లు చెవిలో అదనంగా కండరాలు పెరుగుతాయి. వీటిని మైక్రోసర్జరీ ద్వారా తొలగిస్తే వినకిడి శక్తి వస్తుంది. ఆటోస్క్లోరోసిస్ లాంటి వ్యాధి వల్ల చెవిలోని ఎముకలు బిగుసుకుపోయినప్పుడు, చెవిలో రంధం పడినప్పుడు కూడా మైక్రోసర్జరీ అవసరం అవుతుంది. మధ్యచెవిలో నీరు చేరితే (సెక్షికిటరీ ఓటైటిస్ మీడియా) ఆ ద్రవాన్ని కర్ణభేరి ఆపరేషన్ ద్వారా బయటకు తీసేస్తారు. ఆపరేషన్ తరువాత మళ్లీ నీరు చేరే అవకాశం ఉంటుంది కాబట్టి కొంతకాలం వరకు కర్ణభేరిలో ఒకరకమైన బటన్‌ను ఉంచుతారు. దీనివల్ల మధ్యచెవిలో తయారయ్యే ద్రవం బయటకు వెళ్లిపోతుంది. దీన్ని మెరింగాటమీ, గ్రొమెట్ ఆపరేషన్ అంటారు. కొన్నిసార్లు ఈ సర్జరీ చేసినా చెవిలో ద్రవం తగ్గకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆ కారణాన్ని పరీక్షించి తదనుగుణమైన చికిత్స అందించాలి. మధ్యచెవిలో ద్రవం ఏర్పడటానికి యూస్టేషియన్ నాళానికి సంబంధించిన వ్యాధులు, ఎడినాయిడ్స్, ముక్కు వెనకాల ఉండే టాన్సిల్స్ లాంటి కండరాలు, సైనసైటిస్, టాన్సిల్స్,క్లఫ్ పాలెట్ మొదలైనవి ముఖ్యమైన కారణాలు. వీటన్నింటినీ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు.

# చిత్రభాను

## ఎట్టకేలకు పెళ్లిపీటలెక్కనున్న హీరోయిన్!



'మహాత్మ', 'ఒంటరి', 'నిప్పు' వంటి తెలుగు చిత్రాల్లో నటించిన మలయాళ నటి భావన పెళ్లి పీటలు ఎక్కేందుకు రెడీ అయ్యింది. ఇటీవల ఈమెను కిడ్నాప్ చేసిన విషయంలో స్టార్ హీరో దిలీప్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే భావన తను ప్రేమించిన నవీన్‌తో నిశ్చితార్థం చేసుకుంది. ఈ ఏడాదిలో మార్చి నెలలో వీరి ఎంగేజ్మెంట్ జరగగా.. అక్టోబర్‌లో పెళ్లి పెట్టుకున్నారు. కానీ అనుకున్నట్లుగా పెళ్లి మాత్రం జరగలేదు. దీంతో భావన పెళ్లి క్యాన్సిల్ అయిందంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ విషయంపై ఆమె కూడా స్పందించలేదు. దీంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. పైగా ఈ మధ్య కాలంలో చిత్రసీమలో ఇలా నిశ్చితార్థాలు జరుపుకోవడం పెళ్లి క్యాన్సిల్ అవ్వడం చూస్తూనే ఉన్నాం. భావన పెళ్లి కూడా అలానే క్యాన్సిల్ అయిందని అంతా అనుకున్నారు. అయితే అవన్నీ వట్టి పుకార్లుగా తేల్చేస్తూ పెళ్లిపీటలు ఎక్కేందుకు రెడీ అయ్యిందట భావన. వాస్తవానికి అక్టోబర్‌లో పెళ్లి అనుకున్నా.. ఆ ముహూర్తాన్ని కాస్త డిసంబర్ 22కి వాయిదా వేసుకున్నారట. కుటుంబ సభ్యులు, కొందరు సన్నిహితుల మధ్యన త్రిస్సూర్‌లో వీరి వివాహం జరగబోతుంది.

## సెన్సార్ బోర్డ్‌పై హీరో షాకింగ్ కామెంట్స్!



ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో సెన్సార్ బోర్డ్‌పై పలురకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌కు చెందిన చాలా చిత్రాలు సెన్సార్ విషయంలో సమస్యలు ఎదుర్కొన్నాయి. ఎంతో కష్టపడి సినిమా చేసి సెన్సార్ వద్దకు తీసుకొస్తే అక్కడ వారు వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పి నచ్చని సన్నివేశాలను ఎడిట్ చేసి థియేటర్‌లోకి తీసుకొస్తున్నారు. తీరా సినిమా బయటకు వచ్చిన తరువాత కొన్ని వర్గాల వారు తమ మనోభావాలు దెబ్బ తిన్నాయంటూ కేసులు వేస్తున్నాయి. 'ఉడ్తా పంజాబ్' నుండి నేటి 'పద్మావతి' సినిమా వరకు కూడా ఇదే పరిస్థితి. దీంతో బాలీవుడ్‌కు చెందిన ప్రముఖులు విసిగిపోయి సెన్సార్ బోర్డ్ మీద కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా తమిళ సీనియర్ హీరో అరవింద్ స్వామి కూడా ఈ తరహా వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. 'ఇప్పుడు ఇండియాలో జనాలు మరీ సెన్సిటివ్ అయిపోతున్నారు. ఒక ముద్దు సీన్ తీయాలంటే భయమేస్తుంది. దాదాపు రెండు వేల ఏళ్ల క్రితం వాత్సాయన రచించిన 'కామసూత్ర' ఎంతో ప్రాచుర్యం పొందింది. ముద్దు అనేది ప్రేమకు సూచిక అలాంటిది వాటికి వ్యతిరేకతను చూపిస్తూ సెన్సార్ ఎందుకు వ్యవహరిస్తుందో నాకు అర్థం కావడం లేదు' అంటూ సెన్సార్ కత్తెరపై ఫైర్ అయ్యారు అరవింద్ స్వామి.

## నాని కేరాఫ్ వరంగల్




నాని, సాయిపల్లవి జంటగా నటిస్తున్న చిత్రం ఎం.సి.ఏ. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్, లక్ష్మణ్ నిర్మిస్తున్నారు. శ్రీరామ్‌వేణు దర్శకుడు. భూమిక కీలక పాత్రధారి.

ఈ నెల 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. నిర్మాతలు మాట్లాడుతూ నాని అనే మిడిల్‌క్లాస్ అబ్బాయి కథ ఇది. వదిన, మరిదిల అనుబంధం నేపథ్యంలో వరంగల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. యు.ఎ సర్టిఫికెట్ లభించింది. నేడు హన్మకొండ నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు. మా బ్యానర్‌కు డబుల్ హ్యాట్రిక్‌ను తెచ్చిపెట్టే చిత్రమవుతుందనే నమ్మకముంది అని తెలిపారు.

## గూగుల్‌లో సన్నీ జపం



బాలీవుడ్‌లో ఎంత మంది తారలున్నా సన్నీ లియోనికున్న ఆకర్షణే ప్రత్యేకం. సన్నీకి సంబంధించిన విశేషాలను తెలుసుకొనేందుకు భారతీయ యువత ఎంతో ఆసక్తి చూపుతోంది. గూగుల్‌లో సన్నీ లియోని పేరును తెగ శోధిస్తున్నారట. దీంతో ఆమె పేరిట ఓ రికార్డు నమోదైంది. ఈ ఏడాది గూగుల్‌లో అత్యధిక మంది శోధించిన వ్యక్తుల జాబితాలో సన్నీ ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. మరో బాలీవుడ్ భామ దిశా పటానీ ఐదో స్థానం దక్కించుకుంది. కాగా బాహుబలితో భళ్లాలదేవుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రానా ఈ జాబితాలో పదో స్థానంలో నిలవడం గమనార్హం.

## మహేష్ కోసం అల్లరి నరేష్ లావైపోయాడా?

మహేష్ బాబు మరో మల్టీ స్టారర్‌తో వస్తున్నాడు. అయితే, ఈ సారి అల్లరోడితో కలిసి అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. అయితే, ఈ సినిమా కోసం నరేష్ బరువు పెరగాల్సి వచ్చిందట. ఇటీవల ఓ కార్యక్రమానికి హాజరైన నరేష్ లావుగా కనపడేసరికి.. అంతా ఆశ్చర్యపోయారు. అసలు విషయం ఏమిటీ అని ఆరా తీస్తే మహేష్ బాబుతో వంశీ పైడిపల్లి తీస్తున్న సినిమా కోసం అల్లరోడు అలా బొద్దుగా మారిపోయాడని తెలిసింది.

మహేశ్ బాబు త్వరలో కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'భరత్ అనే నేను' సినిమాతో రానున్నాడు. ఈ సినిమాలో మహేశ్ ముఖ్యమంత్రిగా కనిపించనున్న ఈ సినిమాతో బాలీవుడ్ నటి కైరా అడ్వాణీ టాలీవుడ్ కు పరిచయం కానుంది. ఈ చిత్రం షూటింగ్ పూర్తయిన వెంటనే మహేష్ - నరేష్ సినిమా మొదలుకానుంది. అయితే, ఇందులో నరేష్.. మహేష్‌కు స్నేహితుడిగా కనిపిస్తాడా లేదా ప్రతినాయకుడిగా కనిపిస్తాడా అనేది మాత్రం సస్పెన్స్.

## టాలీవుడ్ మోస్ట్‌లైక్డ్ టీజర్ అజ్ఞాతవాసి




పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న అజ్ఞాతవాసి చిత్రం టీజర్ విడుదలైంది. విడుదలకుముందే అజ్ఞాతవాసి టీజర్ డే అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఇండియా ట్రెండ్స్‌లో నాలుగో స్థానంలో ఇది నిలిచింది. ఈ టీజర్ టాలీవుడ్‌లో అత్యధిక మంది లైక్ చేసిన టీజర్‌గా మరో ఘనత సాధించింది.

ఇప్పటివరకు ఈ టీజర్‌కు 3,65,000కు పైగా లైక్‌లు వచ్చాయి. అజ్ఞాతవాసిలో కీర్తి సురేశ్‌తో పాటు అను ఇమ్మాన్యుయేల్ మరో కథానాయికగా నటిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రానికి దర్శకత్వంవహిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. అనిరుథ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు.

డిసెంబర్ 19న ఆడియో విడుదల వేడుకను నిర్వహించనున్నారు. జనవరి 10న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. పవన్‌కల్యాణ్-త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రం అజ్ఞాతవాసి. గతంలో వచ్చిన జల్సా, అత్తారింటికి దారేది చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్నాయి. దీంతో తాజా సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అటు ఓవర్సీలోనూ పెద్దఎత్తున సినిమాను విడుదల చేస్తున్నారు. గతంలో ఏ తెలుగు చిత్రమూ విడుదల కాని స్థాయిలో ఏకంగా 209 లొకేషన్లలో అజ్ఞాతవాసి విడుదల కానుంది.

## హిట్ దర్శకుడితో మాస్ రాజా

లాంగ్ గ్యాప్ తరువాత రాజా ది గ్రేట్‌తో హిట్ ట్రాక్ ఎక్కిన మాస్ మహరాజ్ రవితేజ 'టచ్ చేసి చూడు' చిత్రంలో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉండగానే తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టేశాడు రవితేజ. సోగ్గాడే చిన్నినాయన, రారండోయ్ వేడుక చూద్దాం లాంటి భారీ విజయాలతో దూసుకు పోతున్న యంగ్ డైరక్టర్ కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఓ క్రేజీ ప్రాజెక్ట్ రెడీ అయ్యింది. ఎస్.ఆర్.టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రామ్ తాళ్ళూరి నిర్మాత వ్యవహరిస్తున్న ఈ చిత్రారెగ్యులర్ షూటింగ్‌ను డిసెంబర్ నెలాఖరున ప్రారంభిస్తున్నట్లు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు నిర్మాతలు.



ఈ సందర్భంగా నిర్మాత రామ్ తాళ్ళూరి మాట్లాడుతూ.. ఎస్ ఆర్ టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మొదటి చిత్రంగా మాస్ మహరాజ్ రవితేజ గారు హీరోగా, కళ్యాణ్ కృష్ణ దర్శకుడిగా ఓ చిత్రాన్ని చేస్తున్నాము. కళ్యాణ్ క ృష? దర్శకుడుగా చేసిన రెండు చిత్రాలు కూడా ఫ్యామిలి ఎంటర్‌టైన్‌మెంట్‌గా తెరకెక్కించారు. ఫ్యామిలి ఆడియన్స్‌లో కళ్యాణ్ గారి చిత్రాలకి ఓ ప్రత్యేకత వుంది. అలాగే మాస్‌మహరాజ్ రవితేజ గారి చిత్రం అంటే అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ఇప్పుడు సక్సస్‌లో వున్న వీరిద్దరి కాంబినేషన్‌లో చిత్రం కావటం.. క్రేజి కాంబినేషన్‌గా ట్రేడ్ వర్గాల్లో బజ్ రావటం చాలా ఆనందంగా ఉందంటున్నారు నిర్మాతలు. కాగా ఈ చిత్రానికి బంగార్రాజు టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. కళ్యాణ్ కృష్ణఈ కథను మొదటి నాగార్జున చెప్పడంతో ఆయన కథలో మార్పులు కోరుకోరుకున్నారు, దీంతో బంగార్రాజు కథ రవితేజకు వద్దకు చేరింది.

## 5 మిలియన్ల సూపర్‌స్టార్

### ధన్యవాదాలు చెప్పిన నమ్రత



సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ట్విటర్‌లో అరుదైన మైలురాయిని దాటారు. నిజానికి ఆయన సోషల్‌మీడియాలో చాలా తక్కువగా స్పందిస్తుంటారు. ప్రత్యేక సందర్భాల్లో, తన సినిమా ప్రచార చిత్రాల విడుదల సమయంలో ట్వీట్లు చేస్తుంటారు. అయినా సరే ఆయనకు మాత్రం ట్విటర్‌లో క్రేజ్ పెరిగిపోతోంది. మహేశ్ ట్విటర్ ఫాలోవర్స్ సంఖ్య తాజాగా 5 మిలియన్లకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సతీమణి నమ్రత ఇన్‌స్టాగ్రామ్ ద్వారా స్పందించారు. ఇంతటి ప్రేమాభిమానాలు చూపుతున్న అభిమానులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెప్పారు. మహేశ్‌తో కూడిన ఓ ఫొటోను పంచుకున్నారు.

ట్విటర్‌లో తెలుగు హీరోల్లో అత్యధిక ఫాలోవర్స్ ఉన్న ఘనత మహేశ్‌కు దక్కడం విశేషం. ఏప్రిల్ 2010లో మహేశ్ ట్విటర్ ఖాతాను ప్రారంభించారు. మహేశ్‌ను ఇంత మంది ఫాలో అవుతున్నా.. ఆయన మాత్రం ఒకే ఒక వ్యక్తిని ఫాలో అవుతున్నారు. ఆయన ఎవరో కాదు మహేశ్ బావ గల్లా జయదేవ్.

మహేశ్ ప్రస్తుతం భరత్ అనే నేను సినిమా షటింగ్‌లో బిజీగా ఉన్నారు. కొరటాల శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ నటి కైరా అడ్వానీ కథానాయిక పాత్ర పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 27న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## చరిత్ర పునరావృతం

# విశాఖలో విజయం మనదే..

- వన్డే సిరీస్ కైవసం
- రాణించిన చాహల్, కుల్దీప్ యాదవ్
- శిఖర్ ధావన్ శతకం




విశాఖపట్నం : మరోసారి చరిత్ర పునరావృతమైంది. తన కంచుకోట విశాఖలో భారత్ మరో ఘన విజయాన్ని తన ఖాతలో వేసుకుంది. శ్రీలంకతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో భారత్ సునాయాస విజయం సాధించింది. ఈ విజయంతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ వరుసగా ఎనిమిది వన్డే సిరీస్‌లు గెలిచిన జట్టుగా రికార్డు నెలకొలిపింది. భారత్ టెస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టును భారత బౌలర్లు 215 పరుగులకే కట్టడి చేశారు.

అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టు ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ వికెట్ మొదట్లోనే కోల్పోయింది. ఈ నేపథ్యంలో మరో ఓపెనర్ శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్ (68) కలిసి రెండో వికెట్‌కి 135 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు. కాగా 149 పరుగులు వద్ద వీరిద్దరి భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత నుంచి చెలరేగిన శిఖర్ ధావన్ బంతుల్లో 2 సిక్సులు, 13 ఫోర్లు బాది శతకాన్ని నమోదు చేశాడు. మరో ఆటగాడు దినేష్ కార్తీక్ 26 పరుగులు చేసి ధావన్‌కు మద్దతుగా నిలిచాడు. దీంతో భారత్ 32.1 ఓవర్లలో కేవలం వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడో వన్డేల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.

విజృంభించిన భారత్ బౌలర్లు చాహల్ (3/46), కుల్దీప్ యాదవ్ (3/42), హార్దిక్ పాండ్య (2/49) ధాటికి.. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 215 పరుగులకే చాపచుట్టేసింది. ఓపెనర్ ఉపుల్ తరంగ (95: 82 బంతుల్లో 12x4, 3x6) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆ జట్టుకి శుభారంభమిచ్చినా.. మిడిలార్డర్ ఘోరంగా తడబడింది. సమరవిక్రమ (42), మాథ్యూస్ (17), డిక్వెల్లా (8), కెప్టెన్ తిసార పెరీరా (6) కీలక సమయంలో వికెట్లు చేజార్చుకోవడంతో శ్రీలంక ఇన్నింగ్స్ 44.5 ఓవర్లలోనే ముగిసింది. మూడు వన్డేల ఈ సిరీస్‌లో తొలిసారి టాస్ గెలిచిన భారత్ తాత్కాలిక కెప్టెన్ రోహిత్ శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్ గుణతిలక (13: 12 బంతుల్లో 2x4)ని ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే పెవిలియన్‌కి పంపి జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాకి బ్రేక్ ఇచ్చినా.. సమరవిక్రమతో కలిసి ఉపుల్ తరంగ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇన్నింగ్స్ 9వ ఓవర్ వేసిన హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో వరుసగా 4, 4, 4, 4, 4 బాదిన తరంగ.. భారత్ బౌలర్లపై బౌండరీలతో ఎదురుదాడికి దిగి వేగంగా శతకం వైపు దూసుకెళ్లాడు. కానీ.. ఇన్నింగ్స్ 28వ ఓవర్ వేసిన కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ధోనీ తెలివిగా తరంగని స్టంపౌట్ చేయడంతో లంక ఇన్నింగ్స్‌లో ఒక్కసారిగా తడబాటు మొదలైంది. అప్పటికి 160/3తో నిలిచిన లంక జట్టు చాహల్, కుల్దీప్ జోరుతో క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ వచ్చింది. చివర్లో అసేల గుణరత్నె (17: 51 బంతుల్లో), నువాన్ ప్రదీప్ (0 నాటౌట్: 11 బంతుల్లో) డిఫెన్స్‌తో భారత్ బౌలర్లకి ఎదురునిలిచి జట్టు ఆలౌటవకుండా కాసేపు నియంత్రించారు.




## సూపర్ సిరీస్ ఫైనల్‌లో

# పోరాడి ఓడిన సింధు!



దుబాయ్ : దుబాయ్‌లో జరిగిన బీడబ్ల్యూఎఫ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ తుది పోరులో భారత్ స్టార్ షట్లర్ పూసర్ల వెంకట సింధు పోరాడి ఓడింది. జపాన్ క్రీడాకారిణి యమగూచితో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సింధు 21-15, 12-21, 19-21 తేడాతో ఓడి స్వర్ణాన్ని చేజార్చుకుంది. గత శుక్రవారమే యమగూచిని వరుస సెట్లలో ఓడించిన సింధు.. భారీ అంచనాల మధ్య బరిలోకి దిగింది. కానీ.. చివర్లో యమగూచి అద్వితీయమైన ఆటతో బంగారు పతకాన్ని ఎగరేసుకుపోగా.. సింధు రజతానికే పరిమితమవ్వాల్సి వచ్చింది. సుదీర్ఘ ర్యాలీలతో 94 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్లో తొలి సెట్‌ని 21-15తో అలవోకగా చేజిక్కించుకున్న పీవీ సింధు.. రెండో సెట్‌లో మాత్రం కాస్త తడబడింది. కానీ.. విజేత నిర్ణయాత్మక మూడో సెట్‌లో పోరు హోరాహోరీగా సాగింది. ఇద్దరి స్కోరు చివరి వరకూ సమమవుతూ రావడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

కానీ.. చివర్లో సింధు వరుసగా రెండు తప్పిదాలు చేయడంతో పుంజుకున్న యమగూచి ఆఖరి వరకూ పట్టువదలకుండా సెట్‌ని చేజిక్కించుకుని విజేత సంబరాలు చేసుకుంది. పీవీ సింధు బీడబ్ల్యూఎఫ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ గెలిచి ఉంటే..

భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఎవ్వరికీ సాధ్యంకాని ఘనతని అందుకున్న షట్లర్‌గా నిలిచేది.




# పెద్ద ఎత్తున చంద్రన్న క్రిస్‌మస్, సంక్రాంతి కానుకలు



జి.కొండూరు : క్రిస్‌మస్, సంక్రాంతి పర్వ దినాలను పురస్కరించుకుని నిరుపేద ప్రజల ఇళ్ల లోగిళ్ళలో పండుగ శోభ నెలకొనాలనే సంకల్పంతో పెద్ద ఎత్తున చంద్రన్న క్రిస్టమస్, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్నట్లు ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆదివారం నాడు జి.కొండూరు మండలం వెలగలేరు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన పాదయాత్ర ద్వారా ప్రజలను కలుసుకొని పలు సభలలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ, రాష్ట్రంలో1 కోటి 40 లక్షల మందికు, జిల్లాలో 12 లక్షల 40 వేల మంది ప్రజలకు డిసెంబర్ 20-26 తేదీల్లో క్రిస్మస్ కానుకలు, 2018 జనవరి 1-15 వ తేదీ కారకు సంక్రాంతి కానుకలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కానుకలను అన్ని రేషన్ షాప్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందుతాయని, శనగపప్పు 1/2 కిలో, బెల్లం 1/2 కేజీ, కందిపప్పు 1/2 కిలో, గోధుమపిండి (ఆటా) కిలో, పామ్ ఆయిల్ 1/2 కిలో టిన్, నెయ్యి 100 గ్రాములతో పాటు చంద్రన్న కిట్ ను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్షతకు నిదర్శనమని వివరిస్తూ పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని భలేరావు చెరువుకు పుష్కలంగా అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆ ప్రాంత రైతులు రికార్డు స్థాయిలో పంట దిగుబడులను పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భలేరావు చెరువుని గోదావరి నీటితో నింపి సాగుభూములకు సకాలంలో సాగునీటిని అందించినందుకు రైతులు మంత్రి ఉమాకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. పలువురు వైసీపీ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో తెదేపాలోకి చేరారు.

**వెలగలేరులో ప్రగతి పరుగు**

ఇంటింటికీ తెదేపా కార్యక్రమం సందర్భంగా వెలగలేరు గ్రామ పంచాయితీ లో జరిగిన అభివృద్ధి పనులను మంత్రి ఉమా సభా పూర్వకంగా వివరించారు. 3 విడతల రైతు రుణమాఫీ కింద 1706 మందికి 3కోట్ల 15 లక్షల 61 వెయ్యి 898 రూపాయలు అందజేసినట్లు, వ్యవసాయ యాంత్రికరణ సబ్సిడీపై 41 మంది రైతులకు 4.21 లక్షలు, ఉపాధిహామీ పనిదినాలకు 55.60 లక్షలు, ఎన్టీఆర్ భరోసా కింద 4.63 లక్షలు, 605 మందికి చెందిన డ్వాక్రా రుణమాఫీ కింద 254.47 లక్షలు అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో 41 అభివృద్ధి పనులకు 314.89 లక్షలు ఇచ్చామని చెప్పారు.

# స్మిత్, కోహ్లీ సరసన చేర్చిన మైకేల్ వాన్

హైదరాబాద్ : ఆస్ట్రేలియా సారథి స్టీవ్‌స్మిత్ ప్రీక్ విభాగంలో చేరి భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ సరసన చేరాడని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ అన్నారు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో అద్భుత శతకం బాదిన నేపథ్యంలో ఈ మాటలన్నాడు. ఓపెనర్లు కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ (25), డేవిడ్ వార్నర్ (22) తర్వాత క్రీజులోకి వచ్చిన స్మిత్ చక్కగా ఆడాడు. అతని ఆటకు ముగ్ధుడైన మైకేల్ ఓ గ్లాస్ మద్యం పుచ్చుకున్న తర్వాత నిర్ణయించుకున్నా. స్టీవ్ స్మిత్ ప్రీక్ విభాగంలో విరాట్ కోహ్లీ సరసన చేరాడు. అద్భుతమైన ఆటగాడు అని ట్వీట్ చేశాడు. అగ్రశ్రేణి జట్లైన భారత్, ఆస్ట్రేలియా సారథులు విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్ టెస్టు క్రికెట్‌లో పోటీపడి మరీ ఆడుతున్నారు. జట్లను ఓటముల నుంచి రక్షిస్తున్నారు. ఆటతీరు, దూకుడు, జట్టును నడిపించడంలో వీరిద్దరూ ఒకేలా ఉన్నారని విశ్లేషకులు అంటున్నారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో స్మిత్ ద్విశతకం బాదేసి జట్టుకు ఆధిక్యం అందించాడు. ఇది అతని 22వ టెస్టు శతకం. కెరీర్‌లో 58 టెస్టులాడిన స్మిత్ 60.40 సగటుతో 5,557 పరుగులు చేశాడు. ఇక 63 టెస్టులాడిన కోహ్లీ 53.75 సగటుతో 5,268 పరుగులు చేశాడు. 20 శతకాలు సాధించాడు.






# సుష్మా రిక్వెస్ట్.. నెరవేర్చిన బాక్సర్



దిల్లీ: కేంద్ర విదేశాంగశాఖ మంత్రి సుష్మా స్వరాజ్‌కు ఎవరైనా ఆపదలో ఉన్నామని అభ్యర్థిస్తే సాయం చేయడమే తెలుసు. కానీ ఎప్పుడూ ఎవరినీ అడిగింది లేదు. కానీ మొదటి సారి సుష్మా ఓ జూనియర్ బాక్సర్‌ను బదులు సాయం అడిగారు. సుష్మాజీ అడిగినట్లుగానే ఆమె కోరికను బాక్సర్ తీర్చడం విశేషం. పతకాన్ని గెలిచి దేశం గర్వపడేలా చేసింది. అసలేం జరిగిందంటే..

దిల్లీకి చెందిన 15ఏళ్ల ఝులక్ తోమర్ అనే జూనియర్ బాక్సర్ ఉక్రెయిన్‌లో జరుగుతున్న బాక్సింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనాల్సి ఉంది. అయితే.. ఆమెకు వీసా సమస్య తలెత్తడంతో ఆ విషయాన్ని ట్విటర్ ద్వారా గత నెల సుష్మా దృష్టికి తీసుకెళ్లింది. ఎప్పటిలాగానే సుష్మా ఆ బాక్సర్‌కు వీసా వచ్చేలా చేశారు. అంతేకాదు.. మొదటిసారిగా బదులు సాయం కూడా చేయమని అడిగారు. నీకు వీసా వచ్చేలా చేశాను.. అందుకు బదులుగా దేశానికి పతకం తీసుకురా అని సుష్మా కోరారు. ఆమె కోరినట్లుగా తోమర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో విజయం సాధించి భారత్‌కు పతకాన్ని తీసుకొచ్చింది.

బాక్సింగ్ పోటీల్లో 54కేజీల విభాగంలో తోమర్ విజయం సాధించి కాంస్య పతకాన్ని సాధించింది. విషయం తెలుసుకున్న మంత్రి సుష్మా స్వరాజ్ ట్విటర్ ద్వారా తోమర్‌కు అభినందనలు తెలిపారు. దేశం గర్వపడేలా చేశావంటూ ప్రశంసించారు. ఈ పోటీల్లో భారత్‌కు మొత్తం నాలుగు స్వర్ణాలు, మూడు రజత, కాంస్య పతకాలు వచ్చాయి.

# ఇవే కాంగ్రెస్ కొత్త ప్రచారాస్త్రాలు...



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ప్రచారం తీరు మారబోతోంది. అందరికీ న్యాయం, ఉద్యోగాల కల్పనపై ప్రధాన దృష్టితో ప్రచారానికి రంగం సిద్ధమవుతోంది. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి చిదంబరం ట్విటర్ వేదికగా తెలిపిన ప్రకారం కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో యువతను ఆకర్షించడంపై ప్రధానంగా దృష్టి సారిస్తామని చెప్పారు. యువతకు న్యాయం, సమానావకాశాలు, ఉద్యోగాలు కల్పించడం గురించి ప్రచారం చేస్తామన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన తర్వాత మొదటి ప్రసంగంలో దీనికి సంబంధించిన సంకేతాలు ఇచ్చారన్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com